సంపుటి 25 సంచిక 105 ఏప్రిల్ 2018

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన**

**మా చిరునామా- vahini@sydneytelug.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి.................................................................................. 2

సెక్రెటరీ రిపోర్ట్ – సతీష్ వరదరాజ.................................................................................................. 3

## శీర్షికలు

శ్రీసాయి లీలామృతధార – త్యాగరాజు ఆత్రేయపురపు.................................................................. 5

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్............................................................................................ 8

జగద్గురువులు – మధు మద్దాలి..................................................................................................... 11

Bundle of Beauty – ప్రణవి గొల్లపూడి.......................................................................................... 13

తెలుగు వవ్యాకరణం – శ్రీ కట్టుపల్లి ప్రసాద్........................................................................................ 14

Royal Easter Show – నీతిక నాయుడు......................................................................................... 18

మనసు మూగపోయింది - తమిరిశ జానకి ......................................................................................... 21

స్వీట్ లెస్ భారత్ - పెయ్యేటి శ్రీదేవి ................................................................................................. 24

మాధవసేవ - పెయ్యేటి రంగారావు ................................................................................................. 28

క్యాన్సర్ - మూర్తి చెన్న ప్రగడ........................................................................................................ 35

త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు – గిరిధర్ తిరుమలై.......................................................................... 40

క్యాలెండర్................................................................................................................................ 43

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |


# సంపాదకీయం

తెలుగువారందరూ ఈస్టర్ సెలవులలో ఆనందంగా గడుపుతున్నారని భావిస్తున్నాను. ఏప్రిల్ మాసంలో వెలువడుతున్న 'వాహిని' అంతర్జాల మాసపత్రికను మీకు నచ్చే విధంగా అందించాలనే ఈ ప్రయత్నం. మన భారతీయుల ఆయువుపట్టు సనాతనధర్మం. దాన్ని నిలబెట్టడానికి అవతరించిన సాక్షాత్ భగవత్ ప్రతిరూపం జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి ఏప్రిల్ 20వతేది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీమధు మద్దాలి గారు ఆదిశంకరాచార్యుల గురించి విశేషాలను మనకు ధారావాహికంగా అందిస్తున్నారు. మన తెలుగువారి సాహిత్య సంపద పద్యాలు. వినటం, చదవటమే కాకుండా పద్యాలు రాయటానికి ఛందస్సు శాస్త్రంపై పట్టు, అవగాహన కలిగి ఉండాలి. మన వాహిని పాఠకులందరికీ సదవకాశాన్ని కల్పిస్తూ గురుతుల్యులు శ్రీకట్టుపల్లి ప్రసాద్ గారు ప్రతి నెల ఛందస్సు విషయాలు బోధిస్తున్నారు. వాస్తవికం, కల్పన రెంటినీ కలగలిపి కథలు అల్లుతూ పాఠకులను వేరే లోకంలో విహరింప చేయగల సామర్థ్యం రచయితల సొత్తు. ఈ మాసపు వాహిని లో పేరొందిన రచయితల కథలు మీ ముందుంచుతున్నాము. ఈస్టర్ పర్వదిన సందర్భంగా సిడ్నీలో జరుగుతున్న 'Royal Easter Show' గురించిన విశేషాలతో వ్యాసాన్ని అందిస్తున్న చిన్నారి నితిక, సెలవులలో సమయాన్ని సద్వినియోగం చేస్తూ రంగులతో చిత్రాన్ని గీసిన చిన్నారి ప్రణవిలకు ప్రత్యేక అభినందనలు. మానవాళిని పట్టి పీడిస్తున్న మహమ్మారి కాన్సర్ గురించి స్థానిక వైద్యులు శ్రీమూర్తి చెన్నప్రగడ గారి పూర్తి వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. ఇక చివరిగా మీరంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు మన సిడ్నీ తెలుగు అసోసియేషన్ 25 వ వార్షికోత్సవ/ ఉగాది వేడుకలు ఏప్రిల్ 7వ తేది దగ్గర పడుతోంది. మన తెలుగువారందరినీ పూర్తిగా వినోదంతో ఆనందంలో నిమగ్నులను చేయటానికి భారతదేశం నుంచి ప్రముఖ కళాకారులు మరియు Sydney local talents సిద్ధమవుతున్నారు. సిడ్నీ తెలుగు అసోసియేషన్ నిర్వహించే ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు తప్పక హాజర్ కాగలరు. ఇక ప్రస్తుతానికి ఏప్రిల్ మాసపత్రిక చదవటానికి ఆలస్యం చేయకుండా పేజీలు తిరగేయండి. అలాగే మీ విలువైన సూచనలు, సలహాలు కూడా తప్పకుండా తెలియచేయండి.

వాహిని వెబ్ మాసపత్రిక లో ప్రకటనలు ఇస్తున్న మా ప్రకటనదారులకు ధన్యవాదములు.

మీ శ్రేయోభిలాషి

విజయమాధవి గొల్లపూడి

0438293687

vahini@sydneytelugu.org


## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: గోపాల్ గట్టిగంటి
0433 333 585


సెక్రెటరీ: సతీష్ వరదరాజు
0408 469 758


ట్రేసరర్: శ్రీని పిల్లమర్రి
0452 025 666


కమిటీ మెంబర్: మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: కేశవ ప్రతి
0433 176 082

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమర్రి
0452 025 666

## ఫైనాన్షియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,
Welcome to the March edition of the Secretary's Report.

This year, March is the month for two big festivals in our Telugu community, one being Ugadi and other being Sri Rama Navami. With great devotion and attention, all of our community has celebrated these two festivals and all are eagerly waiting for our Sydney Telugu Association's 25th year Ugadi celebrations.

The executive committee is working very hard for this year's Ugadi event and we are happy to share with you all that we are ready for our big Ugadi event. Our overseas chief guests and artists VISAs are granted and are making their preparations to arrive for our event. Our overseas and local artists are practicing very hard to showcase and to mesmerise all of us.

Event starts at 2pm sharp, and I request that you all to come and occupy your seats by 1:30pm. There is plenty of car parking available around Whitlam centre. Alongside entertainment, ugadi pachadi, entry snacks and dinner will be served.

This time there will be variety of stalls around, please visit them and offer your support by using their services.

I would like to thank all of our sponsors for their generous support as it would be impossible to organise such an event without them.

**Ugadi at NSW Parliament House**
On behalf of EC I am pleasured to inform all of you that, on 10th April, 2018 from 6pm to 8pm, STA is organising the 25th year Ugadi vedukalu at NSW parliament house along with NSW Parliamentarians. You are all welcome but must RSVP due to security reasons. Please email me on secretary@sydneytelugu.org to register your interest.

**2018 UGADI TICKETS**
I request that all of you purchase tickets in advance. Tickets are available from any EC member or alternatively you can purchase tickets online through our web site: **www.sydneytelugu.org**

**Upcoming Events**

**Ugadi 25th Year Celebrations:** Date: 07/04/2018**,** Time: 2:00-10:30pm**,**
Venue: 90, Memorial Ave, Whitlam Leisure Centre, Liver Pool, NSW

**Ugadi at NSW Parliament House**: Date: 10/04/2018, Time: 6:00-8:00pm
Venue: Preston Stanley Room, NSW Parliament House, 6 Macquarie Street, Sydney, NSW.

**New Life Members March 2018**

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mr | Rajesh | Konada |
| Mr | Sarath | Madhava Peddi |
| Mrs | Lakshmi P | Theertham |
| Mrs | Dr Mythili | Immadi |

Best Regards,
Sateesh Babu Varada Raju
Secretary, Sydney Telugu Association

## పాఠకుల స్పందన

Hello STA EC and Vahini team,

Thank you for the March 2018 issue. Very nice to see with so many informative articles. Well done. Congratulations to new Vahini Editor Smt Vijay Madhavi garu.

All the best to STA EC for the upcoming Ugadi event and 25th year celebrations.

----Sri Madhu Byreddy, Sydney

విజయమాధవికి శుభాశీస్సులు,

మీ వాహిని అంతర్జాల పత్రిక చాలా బాగుంది.  విషయ సూచికల పేజీతో సహా అన్ని శీర్షికలు చాలా చాలా బాగున్నాయి.  ఇదే విధంగా ఇంకా ముందు ముందు అభివృద్ధి చెందాలని దీవిస్తున్నాను.

----శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్



# శ్రీ సాయి లీలామృతధార

శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్

## ముక్కు పుడక



బాబా తన భక్తులను పిచ్చుక కాలికి దారం కట్టి లాగినట్లుగా తన వద్దకు లాగుకొంటారు. బాబా భక్తులు కానివారెవ్వరూ ఆయన వద్దకు చేరలేరు. బాబా దృష్టిలో ఎవరయితే పడతారో అపుడే ఆయన అనుగ్రహం వారి మీద ప్రసరిస్తుంది.

పురందరదాసు దక్షిణభారత దేశంలో ప్రప్రధమ సంగీత విద్వాంసులు, వాగ్గేయకారుడు కర్ణాటక సంగీత పితామహుడిగా స్థానం సంపాదించుకుంటే త్యాగరాజు కర్ణాటక సంగీతంలో త్యాగ బ్రహ్మగా పేరుగాంచాడు.

పురందరదాసు అసలు పేరు శ్రీనివాస నాయకర్. ఇతను బంగారం, వజ్రాల వ్యాపారంలో ఎంతో ధనం సంపాదించిన కోటీశ్వరుడు. కాని పరమ పిసినారిగా కూడా పేరు గడించాడు. తన జీవితాన్ని వ్యాపారానికే అంకితం చేసి కనీసం ఒక్క క్షణమయినా భగవంతుని తలచేవాడు కాదు. ఏపూర్వ జన్మలో చేసుకున్న పుణ్య ఫలం వల్లనో, భగవంతుడు అతనిని తన భక్తునిగా స్వీకరించే క్షణం ఆసన్నమయింది. ఒక రోజున శ్రీనివాస నాయకర్ వద్దకు పండరీపూర్ పాండురంగడు (విఠల్) ఒక బ్రాహ్మణుని రూపంలో వచ్చి, "అయ్యా! నా కుమార్తెకు వివాహం చేయ సంకల్పించాను. తమరు నాకేమన్నా సహాయం చేయండి" అని అర్ధించాడు. శ్రీనివాస నాయకర్ ఆతనిని మరుసటి రోజు రమ్మన్నాడు. మరునాడు ఆ బ్రాహ్మణుడు రాగానే, మరలా మరుసటి రోజు రమ్మని చెప్పాడు. ఆ విధంగా ఆ బ్రాహ్మణుడిని ఆరు నెలలపాటు ప్రతిరోజూ తిప్పించుకున్నాడు. ఆఖరికి ఆ బ్రాహ్మణుడు శ్రీనివాస నాయకర్ భార్య వద్దకు వెళ్ళి తన దుస్థితిని వివరించాడు.

దయార్ద్ర హృదయురాలయిన ఆమె, కొన్ని వేల రూపాయలు విలువ చేసే తన వజ్రపు ముక్కు పుడకను తీసి ఆయనకు సమర్పించింది.

ఆ బ్రాహ్మణుడు ఆ ముక్కు పుడకను నాయకర్ వద్దకు అమ్మకానికి తీసుకుని వచ్చాడు. దానిని చూడగానే అది తన భార్యదని వెంటనే గ్రహించి బేరమాడి డబ్బు కోసం మరునాడు రమ్మని చెప్పాడు నాయకర్. ఆ ముక్కుపుడకని ఇనప్పెట్టిలో భద్రంగా దాచి తాళం వేసి ఇంటికి వెళ్ళి భార్యను ఆమె ముక్కుపుడక గురించి అడిగాడు.

భర్త స్వభావం తెలిసిన భార్య, లోపలికి వెళ్ళి వజ్రాన్ని పొడి చేసి విషం తీసుకుని జీవితాన్ని అంతం చేసుకుందామని నిశ్చయించుకుంది. ఆవిధంగానే వజ్రాన్ని పొడిచేసి ఒక కప్పులో వేసి నీటితో కలిపి తాగబోతుండగా,......ఠప్....కప్పులో ఏదో పడినట్లుగా శబ్దమయింది. ఏమిటా అని కప్పులోకి చెయ్యి పెట్టి వెతకగానే అది తన ముక్కుపుడక. భగవంతుడు చేసిన సహాయానికి కృతజ్ఞతతో ఆమె కళ్ళంబట ఆనందభాష్పాలు కారాయి. సరైన సమాయానికి భగవంతుడు చేసిన సహాయానికి కృతజ్ఞతతో నమస్కారాలనర్పించుకుంది. ఆ ముక్కు పుడకను తీసుకుని వెళ్ళి భర్తకు చూపించింది. దానిని చూసి భర్త నివ్వెరపోయాడు. తాను దుకాణంలో భద్రంగా ఇనప్పెట్టిలో తాళం వేసి దాచి పెట్టిన ముక్కుపుడక ఆమె చేతిలోకి ఎలా వచ్చిందని ఆలోచిస్తూ దుకాణానికి పరుగెత్తాడు. ఇనప్పెట్టి తెరచి చూశాడు. అందులో తాను భద్రంగా దాచిన ముక్కుపుడక కనపడలేదు. నోటంబట మాటరాలేదు. ఏవిధంగా మాయమయిందో అర్ధం కాలేదు. ఇంటికి వెళ్ళి నిజం చెప్పమని భార్యనడిగాడు. ఆమె జరిగిన విషయమంతా వివరంగా చెప్పింది. శ్రీనివాస నాయకర్ కి జ్ఞాన నేత్రం తెరచుకుని జ్ఞానోదయమయింది. తనని ఉద్ధరించడానికి సాక్షాత్తు ఆ భగవంతుడే బ్రాహ్మణుడి రూపంలో వచ్చాడని అర్ధమయింది. తుచ్చమయిన, అశాశ్వతమయిన సుఖ సంతోషాలకు, ధనసంపాదనకు ఎంతో విలువయిన జీవితాన్ని వ్యర్ధంగా గడిపానే అని చింతించాడు. గతించిన రోజులన్నీ గుర్తుకు వచ్చాయి. భగవంతుని అనుగ్రహం వల్ల ఈ క్షణంనుండి తాను మారిన మనిషి. తనకున్న సంపదనంతా బీదవారికి దానధర్మాలు చేసేసి బికారిగా మారాడు. బిచ్చమెత్తుకుంటూ పాండురంగ విఠల్ వైభవాన్ని శ్రావ్యంగా గానం చేస్తూ తన భార్యతో కూడా ఊరూరా తిరగసాగాడు.

ఎక్కడికి వెళ్ళినా ప్రతి గృహంలోను పాండురంగ విఠలుని ప్రతిష్టించి, ఎన్నో గృహాలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాడు.

పాండురంగ విఠలుని భక్తులలో సముచిత స్థానాన్ని సంపాదించుకొని ధృవతారగా వెలుగొందాడు.

పి.వి. సత్యనారాయణ శాస్త్రి

రిటైర్డ్ తహసిల్ దారు, గుంటూరు.

http://telugublogofshirdisai.blogspot.in/2016/03/blog-post_5.html

❖❖❖❖❖


Let's Learn Telugu
Telugu Badi
Telugu Association Inc., Sydney
A Member of
OUR SCHOOLS
Run during NSW School terms.
Holsworthy PS Fri 5:30 pm to 7:30 pm
Eastwood PS Sun 10 am 12 pm
Darcy Road PS Sun 10 am 12 pm
Strathfield South PS Sun 10 am 12 pm
Hornsby South PS Sun 10 am 12 pm
CORE VALUES
Respect
Pride
Safe
Responsible
Contact
Mallikarjuna Rao Rachakonda
Convener, Telugu Badi
email: school.sydneytelugu@gmail.com
web: www.sydneytelugu.org
For study material please visit:
www.letslearntelugu.com.au
For mobile lessons search for
"MR Telugu" in Quizlet app.
Mobile: 0402 169 963
Other Titles
తెలుగు బడి
Telugu Badi
Mission
To keep Telugu language and culture alive
Let's learn Telugu
The best of all Indian languages.

❖❖❖❖❖


SoftLabs®
Demands Delivered
IT CONSULTING SERVICES COMPANY
TRAINING SERVICES
- SOFTWARE TESTING
- PRE SALES ANALYSIS
- BUSINESS ANALYSIS
- AGILE TRAINING
CONSULTING SERVICES
- CONTRACT MANAGEMENT
- PAYROLL MANAGEMENT
- RESOURCE MANAGEMENT
- STAFFING
CONTACT: SREENI PILLAMARRI P: 0410 756 040 | E: BUSINESS@SOFTLABS.COM.AU | W: WWW.SOFTLABS.COM.AU
SYDNEY | MELBOURNE | CANBERRA | ADELAIDE | BRISBANE | PERTH | TASMANIA

❖❖❖❖❖







ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మ గురువిష్ణుః గురర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

**భగవంతుడు - పూర్వకర్మ :** భగవంతుని సృష్టి చాలా విచిత్రమైనది. అనూహ్యమైనది. అంతేగాక ఈ సృష్టి అంతా పంచభూతమైయున్నది. ఈ పంచభూతముల యొక్క స్వరూప స్వభావముల కనుగుణంగా చేతనా చేతనములయిన జీవజాలములను పరిపాలించెడివారు. "నవగ్రహములు". ఈ గ్రహగతి వీక్షణములు సక్రమముగా నున్నప్పుడే మానవ జీవితము సరిగా సాగిపోగలదు. గ్రహస్థితి వక్రించినపుడు అనేక అనర్థములు, దుష్పరిణామములు ఏర్పడి జీవితం కష్టనష్టమై, దుఃఖమయము అగుటయేగాక ప్రమాదములు, రోగములు, చివరికి మృత్యువు కూడా తటస్థించును. జ్యోతిశాస్త్రమునందు గ్రహములు ఇచ్చు శుభాశుభ ఫలితములు స్పష్టముగా తెలియబడును. పుట్టిన తర్వాత 11వ రోజు నుండి జన్మ జాతకం / జన్మకుండలి వేయబడును. జాతక చక్రములో పుట్టిన సమయమునకు ఏర్పడు గ్రహస్థితి, గతజన్మలో జీవి చేసుకున్న మంచి, చెడుల (పుణ్యం, పాపం) ఏరకముగా జీవి ఈ జన్మలో అనుభవిస్తాడు అనే విషయములు తెలియజేయును. పుట్టిన నక్షత్ర అధిపతితో గ్రహదశ మొదలవును. "దశ" అనగా కర్మ అనుభవించు కాలము (మంచి + చెడు). ఇది ప్రత్యక్ష నిదర్శనం. "గ్రహము"లు అనగా గ్రహించునది. "నవ" అనగా నూతనత్వం కలది. అనగా జీవులు చేయు సకలకర్మలను గ్రహించి వాటిని ఫలరూపముగా తిరిగి నూతనత్వం మొనర్చి జీవులు అనుభవించుట కొరకు ప్రాప్తింపచేయునవే **"నవగ్రహములు"**. పూర్వకర్మ దోషములు తొలగిననేకాని దుఃఖము తొలగి సుఖశాంతులు లభింపవు.

పరమేశ్వరుడు పార్వతీదేవికి **"నవగ్రహములు"** అనగా ఎవరో కాదు, 1) నేను సూర్యుడను, 2) నీవు చంద్రుడవు, 3) కుమారస్వామియే కుజుడు/అంగారకుడు 4) బుధుడు-విష్ణువు, 5) గురువు - బ్రహ్మ, 6) శుక్రుడు, ఇంద్రుడు, 7) యముడు - సూర్య పుత్రుడైన శని, 8) చిత్రగుప్తుడు - రాహువు, 9) కేతువు - కాలుడు. అని చెప్పి 12 రాశులందును సంచరించువారి పూర్వజన్మమున సంపాదింపబడిన పాప, పుణ్యములను (మంచి, చెడు, సుఖ, దుఃఖ రూపములలో జీవులకు అనుభవింపచేయుదురు. పూర్వ జన్మమున చేసిన మంచి/చెడు కర్మలకు అనుగుణముగా జన్మకుండలి ఏర్పడును. జరిగేడు శుభఫలితముల జరుగకమానవు, కాని చెడు ఫలితములను అతిక్రమించుటకు భగవానుడు జ్యోతిశాస్త్రమును మానవ లోకమునకు మహర్షుల ద్వారా ప్రసాదించి ఉండెను. జ్యోతి అనగా వెలుగు జీవి, తను కలియుగంలో చెడు

ఫలితములను అనుభవించుకాలంలో ఏ రకంగా జీవి పూర్వ కర్మలను ఎదుర్కొని చీకటి నుండి వెలుగులోకి రాగలడో తెలియచేయగల శాస్త్రం, జ్యోతిశాస్త్రం ఒక్కటియే!! వేరు మార్గం లేదు.

నవగ్రహములు జన్మజాతక చక్రములో అశుభులైనపుడు వాటికి చేయు శాంతివిధానం (కర్మనివృత్తికి మార్గములు) గతజన్మలో చేసుకున్న పాపకర్మలు పోవుటకు అపరాధ రుసుం (పెనాల్టీ) రూపంగా చెల్లించుట ఇదియే శాంతి విధానం. సర్వ మానవులకు నిత్యజీవితంలో సంభవిం వ్యాధులు, దుఃఖ శోకదారిద్ర్యాది ఈతిబాధలు అనేకానేక కష్టములు, విఘ్నములు, ఉపద్రవములు, అకాలమృత్యువు, గండములు, దీర్ఘకాలిక వ్యాధులు, ఆకస్మిక ప్రమాదములు మరియు కోర్టుకేసులు, వివాహంకాకపోవుట, విడాకులు, ఆస్తినష్టం, వ్యాపారం కలిసిరాకపోవుట, ఉద్యోగంపోవుట అప్పులబాధలు సంతాన నష్టం, గర్భదోషములు, పితృదేవతల శాపం మొదలగు బాధలన్నియు వారు పూర్వజన్మలయందు చేసిన పాపఫలితములే కాని వేరుకాదు, పుణ్యం-శుభం, పాపం-దుఃఖం, కల్గును. ఈపుణ్య, పాప కర్మలయొక్క సమిష్ఠి ఫల సముదాయమును గ్రహించి ఆయా కాలములందు తగిన విధముగా అనుభవింపచేయువారే **"నవగ్రహములు"**. ఏ గ్రహము ఏపాత్ర నిర్వహించాలో మన కర్మానుసారం జీవి పుట్టినప్పుడే భగవంతునిచే (బ్రహ్మచే) వ్రాయబడుతుంది. ఇది గ్రహించవలెను.

శాంతి విధానం 100% భక్తి, శ్రద్ధలతో ఆచరించవలెను, మనసా, వాచా, కర్మణ ఒక్కటిగా ఉండవలెను. ఎల్లప్పుడు సత్యమునే పల్కుట, ధర్మసంపాదనము, ధర్మముగా ప్రవర్తించుట. (అధర్మ సంపాదన భగవంతుని దృష్టిలో నేరం) పెద్దలను గౌరవించుట, తల్లిదండ్రులను చివరి నిమిషము వరకు కనిపెట్టుకొని ఉండుట, మరణించిన తర్వాత వారికి శ్రార్ధ కర్మలు, పిండప్రధానములు తర్పణములు మొదలైనవి శ్రద్ధతో చేయవలెను. మన సంపాదనతో కొంతభాగం, బీదలకు అన్నదానం, వస్త్రదానము, రోగులకు వైద్య దానము తీర్థయాత్రలు పుణ్యనదులలో స్నానమాచరించుట, గోవుకు ఆహారము పెట్టవలెను. రుద్రునకు అభిషేకములు జప, హోమముల, రత్నధారణ, గోపూజ చేయుట, గోవుకు ధాన్యములు పెట్టుట మరియు భాగవత, రామాయణాది పుణ్య గ్రంథములను చదువుట/వినుట మొదలైన సన్మార్గములను ఆచరించుట వలన గ్రహములు శాంతించి గతజన్మ/ఈజన్మలో చేసుకున్న దుష్ఫలితములు తగ్గి (85%తగ్గును) శుభ ఫలితములు జాగృతమగును. సృష్టి ప్రారంభం నుండి నేటివరకు గ్రహగతిని తప్పించుకొన్నవారు లేరు, ఇక వుండబోరు. ఇది అనుభవ సత్యము. జన్మకుండలిలో చెడుగ్రహములకు ఏ ఏ దానములు, అభిషేకములు మొ॥ వివరంగా ముందు తెలియజేయబడును. ప్రతిజీవి నవగ్రహదోష పరిహారములు చెల్లించి శుభ, సౌభాగ్యములను పొందవలెనని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. గ్రంథకర్త కృషిని ఫలవంతముగావించెదరని ఆశించుచున్నాను.

**శరీరము - వ్యాధులు : (జన్మలగ్న / జన్మరాశి నుండి)**

ఏ ఏ రోగములు ఏఏ గ్రహాధిపతో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రోగములు, ప్రమాదములు హాస్పిటల్ Admition తో Treatment తీసుకొనుట మొదలగు వివరములు ఈక్రింద తెలుపుచున్నాను.

ముందుగా మేషలగ్నం - మేషరాశి వారు జీవితంలో అనుభవించు వ్యాధులు ..... అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదము వరకు పుట్టిన వారు మేషరాశి వారు.

| భావం / రాశి | అవయవాలు |
|---|---|
| (ప్రధమభావం, ప్రధమ రాశి<br>లగ్నం / రాశి | శిరస్సు, మేధస్సు (మెదడు), నేత్రం,<br>ముఖ ఎముకలు, దవడ పైభాగం మనస్సు పై<br>ప్రభావం. |

సాధారణంగా మేషలగ్నం / మేషరాశి వారు జ్వరం, తలనొప్పి, నేత్రబాధలు, నిద్రాభంగం, పైల్స్, జుట్టురాలిపోవుట, ప్రమాదములు, మూర్ఛరోగం, బట్టతల చిన్నవయస్సులోనే వచ్చుట, సైనసైటిస్, అధికకోపం వల్ల బి.పి రాగలదు / రక్తము విషపూరితమగుట మొదలగునవి.

**వ్యాధులు రెండు రకములు :**

1) Indirect Causes : వాతావరణ పరిస్థితుల ప్రతికూలం, అనారోగ్య కారణం, వంశపారంపర్యం incorrect methods ...., (ఆహార నియమములు సరిగా పాటింపకపోవుట) and anveronmental draw ...functional problem (అవయవముల సంబంధం)

2) Direct Causes : వాతావరణ మార్పుల మూలంగా వేడిచేయుట జలుబు, దగ్గు, అంటువ్యాధులు, విషపూరిత ఆహారం, ప్రమాదములు మొదలగునవి.

మేషలగ్నం / మేషరాశి – అగ్నితత్వ రాశులు  సాధారణంగా వేడిచేయుట, జ్వరం, మంట, పొక్కులు, కురుపులు, అగ్ని ప్రమాదములు మొదలగునవి రాగలవు.

అగ్నితత్వ గ్రహములు – రవి, కుజుడు

జన్మలగ్నానికి 6వ భావము రోగస్థానం. షష్ఠాధిపతి, చంద్రాత్ షష్ఠాధిపతి.

6వ భావములో స్థితిపొందిన గ్రహములు, 6వ భావముపై దృష్టిఉన్న గ్రహములు, వారి దశా, అంతర్దశలలో రోగములు వచ్చును. ఈ గ్రహముయొక్క శుభ/అశుభ స్థితులనుబట్టి, రోగ తీవ్రత నిర్ధారించవలెను. జన్మ లగ్నాత్ 8వ భావము / 8వ అధిపతి చంద్రాత్ 8వ అధిపతి ఈ భావములలో ఉన్న గ్రహణంలు ఈ భావంపై దృష్టి, అకస్మిక ప్రమాదములు, అకస్మిక రోగములు, మరణం, మరణ సం॥ వ్యాధులు etc., రాగలవు. అట్లానే 12వ భావం. వ్యయం, ఖర్చులు, హాస్పిటల్, ట్రీట్‌మెంట్, అడ్మిషన్, Discharge, loss of limbs, (అవయవములు పోవుట) వాటివలన ఖర్చులు, దీర్ఘకాలిక రోగములు మొదలగువి తెలయగలవు. మొత్తంమీద జన్మలగ్నం/జన్మరాశి నుండి 6, 8, 12 స్థానములు అశుభరాశులు.

పై సంచికలో ఏఏ గ్రహములు రోగ/ప్రమాద/దీర్ఘకాలిక వ్యాధులకు కారకులో తెలియచేయగలను. అట్లానే వృషభలగ్నం / వృషభ రాశి వారి సంబంధ రోగములు వివరించగలను. ఆఖరిగా మనకు ఈ శాస్త్రమును అందించిన అందరి మహర్షులకు శిరస్సువంచి పాదాభివందనం చేస్తున్నాను.

**ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు**

ఈ పై విషయములు వ్రాయుటకు నాకు అవకాశం యిచ్చిన తెలుగు అసోసియేషన్ అకాడమీ (సిడ్ని)(ఆస్ట్రేలియా)వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



**రచయిత :**
పి.వి.యల్.కె.ప్రసాద్,
జ్యోతిష్యరత్న,
అయోధ్యానగర్ – 20-3/
1-34, గాంధీనగర్ (పి.ఓ)
విజయవాడ – 520003
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము,
ఇండియా.

Email : prasadastrologer.pp43@gmail.com
Cell: No. +61 9000909146

విజయవాడ,
20/03/2018

# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ

ప్రపంచంలో భారతదేశం ఒక గొప్ప ఆధ్యాత్మిక శక్తిగా ఎన్నో కళలకు నెలవుగా నిత్య శోభాయమానంగా సరస్వతీదేవి పుట్టినిల్లుగా లక్ష్మీదేవి మెట్టినిల్లుగా సనాతన ధర్మ రాజధానిగా, విరాజిల్లుతూ కృత త్రేతా ద్వాపర కలి యుగాలలో సాక్షాత్తు ఆ శ్రీమహావిష్ణువే ఎన్నో అవతారాలు ఎత్తి అండగా ఉండి, రక్షించి, ధర్మ సంస్థాపన గావించి న దేశం భారతదేశం.

కాలాంతరంలో మార్పులు సంభవించి ఆచార్యులు అవతరించక ముందు వేదభూమి యందు అనాచారం ప్రబలి అవైదిక మతములు ఎన్నో పుట్టాయి. భూమాత ఓర్పును సైతం పరీక్షించి వైదిక మతాలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొల్పాయి. దేశ ప్రజలు వేద శాస్త్ర మర్యాదను, ధర్మ నియమాలను వదిలివేసి యధేచ్ఛగా ప్రవర్తించ సాగారు. ఎన్నో నాస్తిక మతాలను ఆశ్రయించారు.  ఇటువంటి కలి కాలుష్యానికి దేవతలందరూ చింతించి జగత్తుకు తల్లితండ్రులైన పార్వతీ పరమేశ్వరులను ఆశ్రయించడానికి కైలాసం చేరారు.

వారందరూ పరమేశ్వరునితో “దేవదేవా! ప్రజలు బ్రహ్మ ద్వేషులై అనాచారం పాలిస్తూ వేద విరోధులై జీవించుచున్నారు. యజ్ఞయాగాదులు మానేశారు వేద మాతను దూషిస్తున్నారు కావున లోక క్షేమం కోసం వేద సంరక్షణ కోసం నీవు మళ్లీ భూమి మీద అవతరించాలి” అని విన్నవించారు. ప్రసన్నవదనుడైన ఆ పరమేశ్వరుడు “అట్లే అగుగాక” అని వరమిచ్చాడు. వేదమాతని సోమకాసురుని బారినుండి రక్షించడానికి విష్ణుమూర్తి మత్స్యావతారం ఎత్తినట్లు వైదిక మతము ఉద్ధరించడానికి సాక్షాత్తు కైలాసనాథుడు మన ఆచార్యులుగా అవతరించదలిచాడు. ఆయన ఆదేశం ప్రకారం గా దేవతలు సైతం భూలోకంలో మానవులుగా జన్మించారు, వారు విష్ణుమూర్తి, బ్రహ్మ, కుమారస్వామి, ఇంద్రుడు, వాయుదేవుడు, బృహస్పతి, సరస్వతీదేవి మొదలైనవారు.



1. విష్ణుమూర్తి శంకరులకు సహాయమునకు అవతరించి మొదటి శిష్యుడుగా గురుభక్తిని చాటి **పద్మపాదుడనే** పేరుతో దీక్షని స్వీకరించారు.
2. బ్రహ్మ మండన మిశ్రుడిగా వైదిక మార్గ ప్రచారకుడుగా కర్మానుష్టాన నిరతుడు గా ఉంటూ తర్వాత **సురేశాచార్యులు** గా దీక్షను స్వీకరించారు.
3. వాయుదేవుడు **హస్తామాలకాచార్యులు**గా
4. బృహస్పతి **తోటకాచార్యులు** గా
5. సరస్వతీదేవి **ఉభయ భారతి దేవి** గా
6. కుమారస్వామి కుమారిలభట్టగా అవతరించారు.

భారతదేశ కేరళ రాష్ట్రం యందు వృషాచల మను పుణ్య పర్వతము పై పూర్ణా నది ప్రవహించుచుండెను, ఆ నదీ తీరమున స్వయంభూ జ్యోతిర్లింగ రూపమున దేవదేవుడు ఆవిర్భవించెను. ఆ శివాలయం సమీపమున బ్రాహ్మణులు నివసించునట్టి **కాలడి** అను అగ్రహారం ఉన్నది. ఆ అగ్రహారంలో **విద్యాధిరాజు** అను పేరుగల పండితుడు ఉండేవాడు. ఆయన పూర్వజన్మ పుణ్యఫలితంగా సాక్షాత్తు వృషాచల పతి కుమారుడిగా కలిగెను ఆ బాలకుడు జ్ఞానమందు శివుడిగా చదువులందు గురువుగా ఉండుటవలన **శివగురువు** అను సార్థకమైన నామాన్ని పెట్టెను.

ఉపనయన సంస్కారము పిమ్మట శివగురువు వైదిక కార్యక్రమాలను ఆచరిస్తూ వేదాధ్యయనం చేస్తూ బ్రహ్మచర్య వ్రతమును నిష్టగా పాటించు చుండెను. శివగురువు వేదార్థాన్ని పూర్తిగా ఎరిగిన వాడై సంసార వాంఛ లేనివాడై, నైష్ఠిక బ్రహ్మచర్య వ్రత నిష్టతో గురు పాదసేవలో తరించ దలిచాడు. కానీ గురువు మరియు తండ్రి యొక్క ఆదేశప్రకారం శివగురువు గృహస్థాశ్రమ స్వీకారానికి అంగీకరించను.

వేదాధ్యయన పూర్తి అయినా తర్వాత శివగురువు గృహమునకు చేరి మొట్టమొదటగా తన తల్లికి పాదాభివందనం చేసి బంధువులను కుశలమడిగి వారి ఆశీర్వాదము పొందేను. యుక్తవయసు వచ్చిన శివగురువుకి తన తల్లిదండ్రులు వివాహము చేయ నిశ్చయించినారు. శివగురువు వినయ వివేకములు సుగుణములు విని మరియు చూచి ఎందరో బ్రాహ్మణులు తమ కన్యననిత్తుమని విద్యాధిరాజు ఇంటికి వచ్చిరి. కానీ విద్యాధిరాజు తానే స్వయముగా వాకబు చేసి **మఘుపండితుడి** కుటుంబం సాంప్రదాయమైన, నిష్ఠాపరులైన కుటుంబం అని తెలుసుకుని వారి కూతురైన **ఆర్యాంబ** ను శివగురువుకి అడుగుటకు నిశ్చయించుకొనెను. వరుని గుణగణాలకు ఆకర్షింపబడి మఘుపండితుడు వివాహమునకు సమ్మతి తెలిపెను. పెద్దలు నిర్ణయించిన సుముహూర్తానికి ఆర్యాంబ శివగురువుల వివాహ మహోత్సవము శోభాయమానముగా జరిగినది.

శివగురువు చేసిన యజ్ఞములు అసంఖ్యాకములు, దేవతలు సైతం అమృతం తాగడం మానేసి శివగురువు చేసెడి యజ్ఞభాగముల కోసం ఎదురుచూచెను. అతడు దేవతలను యజ్ఞము చేతను, పితరులను తర్పన చేతను, మనుజులను అతిథి పూజల చేతను సంతృప్తి పరచుచు శృతిస్మృతులలో చెప్పబడిన క్రతువులను శ్రద్ధగా ఆచరించుచు జీవితమును గడుపుచు పుత్ర ప్రాప్తికై పరితపించెను. అప్పుడు ఆర్యాంబ పతిని ఉద్దేశించి, "దేవా! మనకి విచారమేల పరమశివుడు కల్పతరవు, ఆయనను ఆశ్రయించి ఈశ్వర ఫలముగా పుత్రుని పొందెదము" అని పలికెను. పిమ్మట ఆర్యాంబ శివగురువు సంతానం కొరకు భక్తవత్సలుడైన మహేశ్వరుని తపస్సు చేసి సంతోష పెట్టవలెను నిశ్చయించుకుని **త్రిస్సూర్**లో ఉన్న వృషాచలేశ్వరుని సేవించటానికి ఒక మహా శివరాత్రి పర్వదినాన దర్శించి మహాదేవునికి నిత్య పూజలు చేస్తూ త్రికాలమందు సేవిస్తూ మనస్సు శివుని పాదాల వద్ద లగ్నం చేసి తీవ్ర తపస్సు చేస్తూ ఉండిపోయిరి. శివుని పాదాల వద్ద లగ్నం చేసి తీవ్ర తపస్సు చేస్తూ ఉండిపోయిరి.



Sri Vadakkumnathan Shiva Temple, త్రిస్సూర్

ఒక నాటి రాత్రి శంకరుడు స్వప్నంలో సాక్షాత్కరించి, "నీ తపస్సుకు కారణం ఏమి", అని అడుగగా శివగురువు "తాము పుత్రుని కోసమే తపస్సు చేయుచున్నామని", విన్నవించినే, శంకరుడు, "సర్వజ్ఞుడు సకలగుణ సంపన్నుడు అల్పాయుష్షుగల కుమారుడు కావలెనా, లేక, బహు దుష్ట స్వభావము, దీర్ఘాయుష్షు గల కుమారుడు కావలెనా?" ఎవరు కావలెను కోరికో అని అడుగగా, శివగురువు, **సకల గుణ సంపన్నుడైన పుత్రుడిని** ప్రసాదించమని కోరెను.

శివగురువు తన స్వప్న వృత్తాంతము ఆర్యాంబకు చెప్పి, వారి దంపతులు **కాలడికి** ప్రయాణమయ్యెను. తపస్సు పరిపూర్ణ మగుట చేత అనేక బ్రాహ్మణులకు భోజనదక్షిణాదులతో సంతోషపెట్టి వారి ఆశీస్సులను శివగురువు ఆర్యాంబ పొందెను. ఈశ్వర వరప్రసాదము వలన ఆర్యాంబ గర్భము దాల్చెను, ఆమెకి అనేక శుభ స్వప్నాలు కలుగుచుండెను. దేవదేవుని అవతరించ ముహూర్తము కొరకు దేవతలందరూ పరితపించెను. **వైశాఖ శుక్ల పంచమి** దినమున ఒక శుభ ముహూర్తాన ఆర్యాంబకు అవతారమూర్తి జన్మించెను.

**జయ జయ శంకర హర హర శంకర**

**జయ జయ శంకర హర హర శంకర**




ఆ బాలునికి ఆర్యాంబ శివగురువు, శంకర ప్రసాదమున జన్మించినందు వలన, లోక కళ్యాణ కారణ భూతుడు కాగలడన్న భావముతో **శంకర** అని నామకరణం చేసెను.

సశేషం......

## *Bundle of Beauty*

ప్రణవి గొల్లపూడి, సిడ్ని

సాయిలక్ష్మీనారాయణగారు మరియు విజయ గొల్లపూడి గారి పుత్రిక ప్రణవి గొల్లపూడి డిశెంబర్ సెలవులకి భారతదేశం వెళ్ళినపుడు పుస్తకాల షాపులో acrylic paintings కొనుక్కుని తనకు తానుగా మదిలో ఊహించి colour combinations set చేసుకుంటూ ఎంతో ఇష్టంగా గీసిన చిత్రం.

.....Free Hand Acrylic....



# తెలుగు వవ్యాకరణము (ఛందశ్శాస్త్రం)

శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్



పరిచయము

"పాఠక మహాశయులకు నమస్కారం !!

ఈ రోజు నుండి "ఛందశ్శాస్త్రం " గురించి వివరించాలి అనుకున్నాను.అందరూ విద్యావంతులు కావున ముఖ్యమైన విషయాలు మాత్రమే సరళంగా తెలిపే ప్రయత్నం.నేను అతి సూక్ష్మంగా విషయ వివరణ చేయ దలచినాను.కావున మిత్రులు అర్ధం చేసుకోగలరు. పండితులు,గ్రంధ కర్తలు,కవివరేణ్యులు ఏదేని పొరపాటు గ్రహించినచో తెలిపిన యెడల సరిదిద్దు కోగలను, ఆశీస్సులందించండి,....ధన్యోస్మి..

పరిచయం.......

"ఛది ఆహ్లాదనే" ....... అనే ధాతువు నుండి" ఛందస్" అనే పదం ఏర్పడింది ,ఆహ్లాదాన్ని కలిగిస్తూ ఉండే ఒకలయ కలిగింది అని అర్థం,

"ఛది సంవరణే".......సంవరణం అనగా ఆవరించటం,మనలో పుట్టే భావాలతో కూడిన అనేక వాక్యాలు ఒక విలక్షణమైన నిర్మాణము "ఛందస్సు ".

పద్యగ్రంధ రచన ఛందస్సు లేకుండా మన జాలదు.ఛంధస్సు నే "ఛందము" అని కూడ అంటారు.

భాష అక్షరాల మయం,కొన్ని అక్షరాల కలయకే పదం (మాట,గణము ,గణం) కొన్ని పదాల కలయిక వాక్యం, వాక్యాలు ఎన్నో కలసి కావ్యం రూపుదిద్దు కుంటుంది.మహా గ్రంధం అయిన సరే...

ఈ కావ్యాలు మూడు రకాలు

1.గద్య కావ్యం ,.,,,2.పద్య కావ్యం ,,,,,3.చంపూ కావ్యం ,.,అయితే "ఛంధస్సు " అనేది పద్య,చంపూ కావ్యాలలో మాత్రమే ఉపయేగించ బడుతుంది ,మనకున్న వేనవేల పదాలను మనం అను నిత్యం పలుకుతాము, వ్రాస్తాము, చదువుతాము, మనం వాడే అక్షరాలు ఎన్నైన వాటికి ఛంధశ్శాస్త్రం లో రెండే పేర్లు కలవు అవే 1,,,,,,గురువు 2..,,,లఘువు,,,,

ఇక ఈ గురువు లఘువు లను గుర్తించడానికి ఛంధశ్శాస్త్రం లో పండితులు రెండు గుర్తులు సూచించారు అవిఇంగ్లీష్ అక్షరాలలోని  U.,,,,,,,,I లను పోలి ఉంటాయి,,,,,,

ఏదైన ఒక అక్షారం పైన U గుర్తు వ్రాస్తే అది గురువు అనియు, I గుర్తు వ్రాసినచో  అది లఘువు అనియు గుర్తుంచు కోవాలి. ముందు  ముందు గణ నిర్మాణము,,,,గణ విభజన చేయ వలసి ఉంటుంది కావున పైన చెప్పిన U.,,I...గుర్తులను తప్పని సరిగా గుర్తు ఉంచు కోవాలి,మీ ఇష్టం వచ్చిన ఏ పదమైనా సరే గురు లఘువులు సాదన చెయ్యాలి.

ఏ అక్షరాలు గురువులు ఏవి లఘువులు అనేది మనం తెలుసుకొనే ముందు అక్షరాలను గురించి అవి పలికే సమయాన్ని గురించి తెలుసు కుందాము.తెలుగు అక్షరాలు మొత్తం 56.ఈ అక్షరాలను వర్ణాలు అని కూడ అంటాము. ఈమొత్తం అక్షర సముదాయాన్ని "అక్షర మాల" "అక్షర మాలిక" "వర్ణ సమామ్నాయము" అనే పేర్లతో పిలుస్తారు. వీటిని 3 భాగాలుగా విభజించారు. 1.అచ్చులు 2.హల్లులు .3.ఉభయాక్షరాలు..

అచ్చులు ......

వీటిని "స్వరములు" "ప్రాణములు"  అని కూడ అంటారు..."అ" మొదలు  "ఔ "వరకు ఉండే 16 అక్షరాలన్నీ అచ్చులు అంటాము,ఈ 16 అచ్చులను హ్రస్వాలు...(,అ ఇ ఉ ఋ ఎ ఒ) దీర్ఘాలు ,,(ఆ ఈ ఊ ౠ ఏ ఐ ఓ ఔ )అంటే హ్రస్వాలు ,దీర్గాలు అనే రెండు భాగాలుగా విభజించారు.(ఇక్కడ టైపింగ్ సౌకర్యం లేక హ్రస్వాలు లో ఒక అక్షరం దీర్గాలు లో ఒక అక్షరం వ్రాయలే  పోయాను గమనించుము )

హల్లులు.....

వీటిని "వ్యంజనములు" "ప్రాణులు"  అని కూడ  అంటారు."క" మొదలు "హ" వరకు ఉండే అక్షరాలు  హల్లులు.పుటుకతో ఇవి స్వయం ప్రకాశికాలు కావు,వీటి లేఖనం ,శబ్ద స్వరూపాలు వేరు.క్ గ్ జ్ ట్ ణ్ త్ ధ్ ప్ బ్ మ్ ఇలా ఉంటాయి వీటి ఉచ్చారణ కఠిన తరము.పొల్లు అక్షరాలు అంటారు, ఈ పొల్లు అక్షరాలు అచ్చులు తోకూడిన పిదప హల్లులు అయినాయి.అందుకే వీటికి ప్రాణులు అని పిలుస్తారు,(క్+అ*క,,,,,,,,,,గ్+ఆ*గా.....ట్+ఇ*టి,,,,,చ్+ఊ*చూ.,,,త+ఎ*తె)ఇలా గమనించాలి మీకిప్పుడు గుణింతం కూడ గుర్తుకొచ్చింది అవునా.....ఈ విదముగా ఏర్పడిన "క"నుండి "హ" వరకు గల అక్షరాలు హల్లులు .వీటిని వర్గాలుగా విభజించారు

1.క వర్గం -క ఖ గ ఘ ఙ

2.చ వర్గం-చ ఛ జ ఝ ఞ

3.ట వర్గం-ట ఠ డ ఢ  ణ

4.త వర్గం-త థ ద ధ న

5.ప వర్గం-ప ఫ బ భ మ ,,,,,,

5 వర్గాలు  ఒక్కొక్క వర్గానికి అయిదు అక్షరాలు వెరసి 25 అక్షరాలు,ఈ అయిదు వర్గాలలో ఉన్న ప్రదమాక్షరాలను,,,పరుషాలు అంటారు,,,,"క చ ట త ప" కష్టంగా పలికేవి కావుననే పరుషాలు,

సరళములు,,,,,,,,అయిదు వర్గాలలో 3వ స్థానంలో వున్న "గ జ డ ద బ" అనే అక్షరాలు సరళముగా పలుకబడెడివి కావున సరళములు,అన్నారు

వర్గయుక్కులు.....,
అయిదు వర్గాలలో  2మరియు4 వ స్థానములలో ఉన్న "ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ " లను వర్గయుక్కులు అంటారు,వీటిని పలకటానికి కడుపులోని నాభి స్థానం నుండి శక్తి తీసుకోవాలి.(వత్తి పలకాలి)ఇవి మొత్తము 10అక్షరాలు,

అనునాసికములు,.....
"ఙ ఞ ణ న మ" వర్గాలలో చివరి స్థానంలో ఉన్న ఈ అయిదు అక్షరాలు అనునాసికములు, నాసిక అంటే ముక్కు,ముక్కుసహాయంతో పలికెడివి కావున ఇవి అనునాసికములైనవి.ఈ మొత్తము 25 అక్షరాలు నోటిలోని నాలుక,అంగిలి ,పెదాలు మొదలైన అవయవాల స్పర్శ సహాయంతో ఉచ్చారణ జగుతుంది కావున వీటికి స్పర్శములు అనే పేరు కూడ కలదు.

అంతస్థములు.,...,
స్పర్శముల తరువాత ఊష్మములకు ముందు ఉన్నట్టి "య ర ల వ" అనే ఈ నాలుగు అక్షరాలకు అంతస్థములు అని పేరు

ఊష్మములు.,.,.,,,
గాలి సహాయముతో గాలి ఊదుతూ  పలికే  "శ ష స హ" అనే నాలుగు  అక్షరాలు ఊష్మములు,

ద్విక్తాక్షరములు.......
ఏదేని ఒక అక్షరానికి అదే అక్షరం( వత్తు గా)తో కలసి ఏర్పడే అక్షరాలు  ద్విక్తాక్షరాలు.,,,,,,(క్క మ్మ చ్చి గ్గ య్య బ్బ డ్డా )

సంయుక్తాక్షారాలు ,,,,.,,,
ఏదేని ఒక అక్షరానికి మరొక అక్షరంతో(వత్తుగా)కలసి ఏర్పడిన అక్షరాలు  సంయుక్తాక్షరాలు,(వ్య ర్య ర్త స్వ ర్తి ద్వ ) ఇలా ఉంటాయి.,

మనం గుర్తుంచు కోవలసిన మరొక ముఖ్య విషయం ఏమంటే మనం ఒక అక్షరాన్ని గురించి చెప్పవలసిన సందర్భంలో ,, క కారము,,,,న కారము,,,,,ట కారము,,,,ల కారము,,,ఇ కారము,,,ఉ కారము అని అంటూ ఉంటాము,,,అయితే "ర" అనే అక్షరాన్ని గురించి చెప్పవలసినచో "రేఫ" అనియు  "ఱ" అనే అక్షరాన్ని చెప్పవలసినచో "శకటరేఫ"అని చెప్పవలెను(ర కారము  ,,,ఱ కారము అనరాదు)

3...ఉభయాక్షరాలు,,,,,
ఉభయము అనగా రెండు అని అర్ధము.,,,అచ్చులతోను,హల్లులతోను కలసి పలుకునవి కావున వీటికి ఉభయాక్షరములని పేరు అవి,,,,ంసున్నా,,,బిందువు,,

ఁ అర సున్నా,,,అర్ధ బిందువు

ః. విసర్గ

ఈ మూడును ఉభయాక్షరములందురు,,,వీటికి జన్మతః ఛంధశ్శాస్త్రం నందు,,గురువుగానో లేక లఘుగానో గుర్తింపు లేదు.,,,,అచ్చుల తో గాని హల్లులతో గాని కలిపి వ్రాసినప్పుడు ఆ అక్షరములకు గురు లఘువుల స్థానం నిర్ణయించ బడినది

ఉదాహరణకు అరసున్నా తో కలసి వ్రాసిన అచ్చులైన హల్లులైన లఘువులు   ,,,అఁ,,,,కఁ.,,,,మఁ.,,గఁ నిండు సున్నతో కలసి వ్రాసిన ఏ అక్షరమైన గురువు

అం,,,,కం,,,,,పం.,,,    టం,,,,మం,,.,గమనించినచో అ,,,క,,ప,,ట,,మ,,అనేవి జన్మతః,లఘువులు,,,కాని పూర్ణబిందువుతో కలిసినందున గురువులైనాయి

విసర్గతో కూడిన అక్షరములు గురువులు

కః,,,,డః,,,,,మః.,,,చః.,,,,ఇవి గురువులు

కావున,,,ఈ మూడును ఉభయాక్షరములైనవి

మనకు మన తెలుగు అక్షరాలను గూర్చి,అవి ఏర్పడే విదానము, వాటికీ గల పేర్లు,    మొదలైన వాటి విషయంలో కొంత  అవగాహన ఏర్పడిందికదా

ఇప్పుడు మనం మనకవసరమైన ఒక క్రొత్త పదమును గూర్చి తెలుసుకుందాము,,,,,"మాత్ర" ఈ మాత్ర అనే పదం తెలుగు వ్యాకరణ శాస్త్రం లోనే కాక సంగీత శాస్త్రంలొ కూడ వాడ బడెడి ప్రాముఖ్యత కలిగిన పదము, మనం ఏదోఒక సమయంలో చిటికె వేస్తాము.మన బొటన వ్రేలు మద్య వ్రేలు కలపి చిటికె వేస్తాం,ఈ చిటికె వేయటానికి పట్టే సమయానికి    "మాత్ర"అని పేరు ఒక చిటికె వేయటానికి పట్టే కాలాన్ని"ఏక మాత్ర" కాలమని రెండు చిటికెలు వేయటానికి పట్టే సమయాన్ని"ద్విమాత్ర"కాలమని పిలుస్తారు(,,,క.....కా..,,ఇక్కడ క పలకడానికి ఏక మాత్ర కాలం.,,,,, కా.....పలకడానికి ద్విమాత్ర కాలం పడుతుంది),అక్షరమాల పై సరిఅయిన అవగాహన లేనిచో గురులఘువుల స్వరూప స్వభావాలు మరియు విభజన చేయలేము కావున టూకిగా అక్షరములు ,ఇవి ఏర్పడే విదానము సందర్భాను సారముగా తెలియ చేసాను,కాని ఇవి మనం వ్యాకరణశాస్త్రం ప్రప్రదమములోనే చదువుకొని ఉంటాము.,,

గురులఘువుల స్వభావం విభజన ....,...,..తరువాత ..,.

❖❖❖❖❖






# The 2018 Sydney Royal Easter Show

Neethika Naidu

With the total attendance number of 922,827 in 2017, the 2018 Sydney Royal Easter Show is set only to break records. The annual, two week long show is the home to the most amazing entertainment and a pleasure for all ages. The show sets the stage and a platform for the rural industries of Australia to showcase and celebrate Australian heritage and local talents.

Presenting "city meets country" the annual Sydney Royal Easter show holds something for people of all ages and interests.

Since 1823, the Agricultural Society of New South Wales has showcased this event with Queen Victoria awarding the society/show the privilege to use "royal" at the beginning of its name, which continues to this day. The ever-growing festival has seen a progressive increase in attendance numbers and hence an increased venue capacity. First held at Parramatta Park, the show relocated to Prince Alfred Park where it remained until 1881, and then progressed to an even greater land at Moore Park where it continued on for the next 16 years. Then yet again in 1998, higher demands saw the show moved to the new and modernised Sydney Showground in Homebush bay, where it now stands proud.

The show is a feast of events catered for all ages and interests, and exhibits incorporate entertainment and judged competitions of the finest skills, artefacts, produce and livestock. From precious jewellery to furniture to refined food, the show is an embodiment of some of the best Australia has to offer.

- Camp drafting, a part of the Show since 1934, exhibits the Royal Horse competitions and Australia's best cowboys competing for some of the biggest rodeo prize money in the country.



- The cute and cuddly baby puppy competition, the finest of dog breeds displaying their agility and obedience, livestock including cattle, sheep and pigs, alpacas, horses, poultry, sheep sheering, aviary bird competition exhibiting the largest Royal bird display are a guarantee to capture hearts.



The show proudly sets a banner of recognition for some of Australia's finest skilled artists, and includes the cake competition, arts and crafts competition and the flower and garden competition. Fine art, including the ever wonderful Yandiah spinners and weavers offer the best of their work for purchase. Further shopping experience is also available at the home & lifestyle pavilion, world bazaar, fashion and style pavilion, and the famous show bag arena. The glamour of the Show comes to life with the fashion show featuring a collection of designs with the focus on natural fibre garments from Australia's renowned designers.




Wood chopping, exhibits of Australia's finest produce including fruit, vegetables, grains, pulses, oils and fibres, the great backyard pumpkin challenge, honey competition, are a display captured no where under the one roof other than the Show.



Food connoisseurs can unwind in interactive workshop sessions with samples to taste and skills to learn.

For the young and young at heart, the show hosts a carnival with rides and amusements and the perfect Amphitheatre to relax and unwind amongst shows catered for the entire family.




Top the show with live music and finish the night off with a capturing 12 minute aerial and ground fireworks finale by globally-renowned fireworks specialists.

The Sydney Royal Easter show is an iconic event which has remained strong over the years and has made its way to being the largest event in Australia and the sixth largest in the world.

I'ts not to be missed.

So,  wishing all those attending a most enjoyable and pleasurable experience.

# HAPPY EASTER



## Event held at:

The Sydney Showground
1 Showground Rd, Sydney Olympic Park NSW 2127

## Getting to the event:

Park on site or Pre-book your parking ticket online at www.sydneyolympicpark.com.au/prebook, for a daily flat rate of $25 for the day.

Public transport is available with extra trains and Sydney Olympic Park Major Event Buses running regularly throughout the Show.

The 2018 show has begun on Friday 23rd of March and will be entertaining us till Tuesday 3rd of April. Gates open daily at 9am, with Pavilions opening at 9:30. The entertainment for the evenings will end at 9pm with the showbag pavilion closing at 9:30pm. The carnival rides will stay open till late every night.

## Further information:

For more information visit: http://www.eastershow.com.au/

# మనసు మూగపోయింది

శ్రీమతి తమిరిశ జానకి, హైద్రాబాద్

ఎన్నేళ్ళతర్వాతో ఈ ఊళ్ళో అడుగుపెట్టడం చక్రధర్. అమ్మ గొడవభరించలేక తప్పనిసరిగా రెండురోజులు ఆఫీసుకి సెలవు పెట్టి ఈ ఊరొచ్చాడుగానీ లేకపోతే ఈమారుమూల పల్లెలో కాలుపెట్టడమే ఇష్టంలేదు. పల్లెకి కాస్త దగ్గరలో ఉన్నఓ మాదిరి ఊళ్ళో లాడ్జిలో గది తీసుకుని స్నానం కానిచ్చి బయటికొచ్చాడు. ఆ పక్కనున్న చిన్నహోటల్ కాస్త శుభ్రంగా ఉన్నట్టే కనిపించింది. వెళ్ళి ఇడ్లీలు తిని కాఫీ తాగడం పూర్తయ్యేసరికి ఆటోవాడొకడు వెనకే వచ్చాడు. తను వెళ్ళాల్సిన ఊరి పేరు చెప్పగానే రండి సార్ అన్నాడు. షేరింగ్ ఆటోలు ఇంకా రెండు కనిపించాయి. తనొక్కడే వెళ్లిపోవడం అంటే అయిదుగురు ఇచ్చేది తనొక్కడే ఇవ్వాలన్నాడు. సరే అంటూ ఎక్కి కూచున్నాడు. ఊళ్ళో ఎవరింటికి వెళ్ళాలో చెప్తే ఎవరైనా దారి చెప్పేస్తారు చిన్నఊరుకదా కష్టమేమీ ఉండదు అన్నఅమ్మమాట గర్తుకి వచ్చింది ఆటో సరిగ్గా అత్తయ్యా వాళ్ళ ఇంటి ముందు ఆగగానే. చుట్టూ చిన్నప్రహరీగోడ అక్కడక్కడ ఇటుకలు ఊడిపోయి. మధ్యలో చెక్కగేటు సగం విరిగిపోయి ఉంది. లోపల ఇల్లు పడిపోయేలా ఉన్న ఓపాతకొంప. ఇల్లు వెలవెలపోతోంది కానీ గేటులోపల అడుగుపెట్టగానే ఆహ్లాదం కలిగిస్తున్న రంగురంగుల పూబాలలు నందివర్ధనాలు మందారాలు కనకాంబరాలు గులాబీలు చేమంతులు దాగని పరిమళాల సన్నజాజులు రారమ్మని స్వాగతిస్తుంటే ఎంత బావుంది ఆవరణ అనుకుంటూ ఒక్కక్షణం నిలబడిపోయాడు చక్రధర్. బాగా చిన్నవయసులో రజని చెయ్యిపట్టుకుని ఈ ఆవరణలో పరుగులెత్తి ఆడుకోవడం పువ్వులు పిందెలు కోసేసి తుంపులుగా తను పారేస్తుంటే అలా తుంపి పారెయ్యకు అంటూ వెనకాలే వచ్చి చెయ్యిపట్టుకుని రజని లాగడంతో తాను తూలపడటం చేతికి దెబ్బతగలటం అన్నీమనసులో మెదిలి మధురమైన బాల్యం కళ్ళముందు నిలిచింది. ఇన్నేళ్ళతరవాత ఆ జ్ఞాపకాలతో ఆనందబాష్పాలు రాలడం తనకే ఆశ్చర్యం అనిపించింది చక్రధర్ కి. పెరిగి పెద్దయ్యాక వీళ్ళని కలవనివ్వలేదు అమ్మ. రాకపోకల్లేకుండా చేసింది. ఎందుకు దూరం పెట్టిందో తెలియదు. రెండు నెలల కిందట అత్తయ్యకేదో అత్యవసరంగా సర్జరీ ఏదో చేస్తున్నారని నాన్నగారికి ఎవరిద్వారానో తెలిసి ఇరవై వేలు ఉన్నపళంగా పంపించారుట. అది ఇప్పుడు తెలిసినట్టుంది అమ్మకి. వెళ్ళి ఆ డబ్బు వెంటనే పట్టుకురా వాళ్ల దగ్గిరనించి అంటూ ఆఘుమేఘాలమీద తరిమింది తనని. లేకపోతే వీళ్లింటికి ఎందుకు పంపుతుంది. ఆలోచిస్తూనే తలుపు మీద చిన్నగా తట్టాడు. తలుపు తీస్తూనే ఎవరు బాబూ అంటూ పరీక్షగా చూస్తున్నవ్యక్తిని మావయ్యగా గుర్తుపట్టి నేను మావయ్యా శంకరం గారి అబ్బాయిని చక్రధర్ని అన్నాడు మెల్లిగా. నువ్వు నువ్వు శంకరం కొడుకు చక్రధర్ వా రా రాబాబూ లోపలికిరా మావయ్య మొహంలో కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నఆనందం చూసి తెల్లబోలేదు చక్రధర్. అది తెచ్చిపెట్టుకున్నసంతోషం కాదనీ నటన కాదనీ అర్థం చేసుకోగలడు. ఎందుకంటే చిన్నప్పుడు తనంటే ఆయనకి ఎంత ఇష్టమో ఎంతముద్దుచేసేవాడో ఎంత ఎత్తుకుని తిప్పేవాడో మర్చిపోలేదు తను. భుజం చుట్టూ చెయ్యేసి లోపలికి తీసుకుని వెళ్తూ " కమలా ఎవరొచ్చారో చూడు మనింటికి నా ప్రియాతిప్రియమైన కుర్రాడొచ్చాడు." దాదాపు అరిచినట్టే పిలిచాడు శంకరం. వంటింట్లోంచి గబగబా ఇవతలికి వచ్చిన కమల నోరుతెరుచుకుని చూస్తుండిపోయింది ఒక్క నిమిషం. ఆ వెంటనే మొహంలో సంతోషంతో కూడిన నవ్వు మెరిసింది."చక్రధర్ కదూ ? " "ఎన్నేళ్ళకి చూసినా గర్తు పట్టగలదు. అచ్చు మీనాన్న పోలిక కదా నువ్వు." ముందుగదిలోనే గోడవారగా ఉన్న మంచమ్మీద తన పక్కనే చక్రధర్ని కూచోపెట్టుకున్నాడు శంకరం. మంచినీళ్లు అందిస్తూ అమ్మా నాన్నా బావున్నారా అని అడుగుతుంటే కళ్ళల్లో నీళ్ళు చెంపలమీద కారడం మాత్రమే కాదు గొంతు కూడా పట్టేసినట్టయింది కమలకి. లేచి అత్తయ్య చేతిని ఆప్యాయంగా పట్టుకోవాలనిపించింది చక్రధర్ కి. కానీ ఆ చనువు ఆ ఆపేక్ష ఎన్నాళ్లకిందటో తెగిపోయిన దారం కదా ఇబ్బందిగా అనిపిస్తోంది పరిస్థితి. తలంటుపోసుకుని పెరట్లో జుట్టు ఆరబెట్టుకోవడం పూర్తయి అప్పుడే అక్కడ అడుగు పెట్టిన కూతురితో సంబరంగా అన్నాడు శంకరం ఇతనెవరో తెలుసా రజనీ ఆమెని చూస్తుంటే కంటిముందు హరివిల్లు విరిసినట్టుంది చక్రధర్ కి. " ఎవరోబాగా తెలిసినవాళ్ళే అనిపిస్తోంది నాన్నగారూ"

హరివిల్లు నుండి కోకిలరాగం సంభ్రమంగా అనిపించింది చక్రధర్ కి. శ్రీనివాసుమావయ్య కొడుకు చక్రధర్. రజని మా అమ్మాయి ఇద్దరినీ ఒకరికొకరికి పరిచయం చేశాడు. ఫలహారం ఏదైనా తయారు చేసి పెడదామని గబగబా వంటింట్లోకి నడిచింది కమల. ఎదురుగా ఉన్న స్టూల్ మీద కూర్చుంటూ మావయ్య అత్తయ్యల కుశలం అడిగింది రజని. మంచిమనసుతో మా ఇంట్లో అడుగు పెట్టావు నీకు మా కృతజ్ఞతలు చక్రధర్ అంటూ ఆమె మనసారా పొగుడుతుంటే నోట్లోంచి మాటేరాలేదు. ఏమిటో బంధాలు తెగిపోయాయి అని అనుకుంటాం మిడిమిడిజ్ఞానంతో పిచ్చివాళ్ళం. వయసు పెరుగుతున్నకొద్దీ ఆపేక్ష కోరుతుంది మనసు. ఎందుకంటే తెగిపోయాయి అనుకున్న కొన్ని బంధాలు పైకి అలా కనిపిస్తాయితప్ప గట్టిగా పెనవేసుకునే ఉంటాయేమో మనసులో. చిన్నగా నిట్టూరుస్తూ అన్నాడు శంకరం. ఉలిక్కిపడ్డాడు చక్రధర్. తనెందుకు వచ్చాడో చెప్పి వీళ్ళ మనసుల్లోకలిగిన ఆనందాన్ని అణిచేసెయ్యాలా చివుక్కుమంది గుండెల్లో. వేడివేడిగా తనకి ఎంతో ఇష్టమైన రవ్వదోసెలు అప్పటికప్పుడు చేసి ఆప్యాయంగా పట్టుకొచ్చి పక్కన కూచుని తినిపిస్తుంటే అత్తయ్యకి అమ్మానాన్నలమీద ఏమాత్రం కోపంలేదా ఆ కళ్ళల్లో అంత నిష్కల్మషమైన ఆపేక్ష అంత ప్రేమా తను చూడగలుగుతున్నాడంటే సందేహంలేదు వీళ్ళకెవరికీ తమ కుటుంబం మీద కోపంగానీ అసూయగానీ లేవు. వీళ్ళు ఆర్ధికంగా పేదరికంలో ఉన్నారు తప్ప మానసికంగా ఉన్నతమైనస్థానంలో ఉన్నారని అమ్మలాంటివాళ్లకి ఎలా అర్ధమవుతుంది."ఇన్నేళ్ళకైనా నీమేనత్త గుర్తొచ్చినందుకు నేను నాపుట్టింట్లో అడుగపెట్టినంత సంబరంగాఉంది నాకు." భార్యవంక జాలిగా చూశాడు శంకరం. అతనికి తెలుసు ఆమెకి కావలసినది ఆస్తి కాదు అంతస్తు కాదు ఆత్మీయత. భోజనంలోకి తాను చిన్నప్పుడు ఏమేమి ఇష్టంగా తినేవాడో అవి వండి వడ్డించడం ఆశ్చర్యం కలిగించింది చక్రధర్ కి. అత్తయ్య ఇప్పటికీ ఎంత గుర్తుపెట్టుకుంది నువ్విప్పుడేంచేస్తున్నావు రజనీ అడగకుండా ఉండలేకపోయాడు. పీ.జీ.చేసి పొరుగూర్లో కాలేజ్ లో లెక్చరరుగా చేరానని చెప్పింది. అంతేగానీ నువ్వేం చేస్తున్నావని తిరిగి ప్రశ్నించలేదు. అడిగితే బావుండును ఎమ్.టెక్. చేసి సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగం చేస్తున్నానని చెప్పుకోవాలని కాస్త ముచ్చటపడ్డాడు. అన్నం తింటున్నంతసేపూ అత్తయ్యతో చిన్నప్పటి సంగతులు తనకి గుర్తున్నవన్నీచెప్తూ జ్ఞప్తికిరానివి అత్తయ్యని మరీమరీ అడుగుతూ చెప్పించుకున్నాడు. కబుర్లు ఆవిడతో చెప్తున్నాకూడా రజనీ వంక మాటిమాటికీ చూస్తూనే ఉన్నాడు. పెళ్ళి సంబంధాలు ఎన్ని వస్తున్నా అమ్మఎంత గొడవపెడుతున్నా ఇప్పుడేకాదు అంటూ గడిపేస్తున్న చక్రధర్ కి రజని చాలా నచ్చింది. ఇంత అందమైన అత్తయ్య కూతుర్ని ఇన్నాళ్ళవరకూ చూడకపోవడం ఎంత పొరపాటైపోయింది అనిపించింది. పోన్లే ఈరోజు ఏకారణంవల్లనైతే ఏమి ఇక్కడికి రావడం మంచిదైంది అనుకున్నాడు. రజనితో ఒంటరిగా మాట్లాడే సమయం కోసం ఎదురు చూశాడు. ఆసమయం మరి కొద్దిసేపట్లోనే రానే వచ్చింది. డాబా మీద బట్టలారెయ్యడానికి రజని వెళ్తుంటే తనూ బయల్దేరాడు కాలక్షేపానికి డాబామీదకి వెళ్తున్నట్టు. ఇంకొంచెంసేపట్లో తను మళ్ళీ ఊరికి బయల్దేరాలి. ఈలోపల తనమనసు రజనికి తెలియజెయ్యాలి ఆమె చేత ఓ.కే.అనిపించుకోవాలి. తప్పకుండా ఓ.కే. అంటుంది ఎందుకు అనదూ అన్న ధీమా ఉంది. ఔను. తనకేం తక్కువ అన్నగర్వమూ ఉంది. ఒక్కొక్క బట్టా బక్కెట్ లోంచి తీసి రజని తాడుమీద ఆరేస్తుంటే మెల్లిగా మాట కలిపాడు " నువ్వు పెద్ద చదువు చదువుకున్నావు. నాకు చాలా సంతోషంగా ఉంది రజనీ." " ఏం? చదువుకోనని ఎందుకనుకున్నావు ? " టక్కున వచ్చిన ఆ ప్రశ్నకి సమాధానం చెప్పలేకపోయాడు. అబ్బే అహ ఏంలేదు అంటూ మాటలు మింగేశాడు. వింతగా ఒక్కక్షణం చూసి మళ్ళీ తనపనిలో పడింది రజని. పట్నం అమ్మాయి కాదుకాబట్టి చాలా తేలిగ్గా రజనితో మాట్లాడెయ్యగలనని అనుకున్నాడుగానీ ఎలా మొదలెట్టాలో తెలియక కొంతసేపు తర్జనభర్జన పడినమాట నిజం. తనకి అందం ఉంది చదువు ఉద్యోగం ఉంది. ఆస్తీ అంతస్తు ఉన్నాయి. వీళ్ళకి డబ్బు లేదు పల్లెటూళ్ళో ఉంటున్నారు. తనలాంటి వాడు చేసుకుంటానంటే ఎగిరగంతేసి ఒప్పుకుంటుంది. ఎందుకు ఒప్పుకోదూ. బక్కెట్లో బట్టలైపోయాయి. రజని డాబా దిగి వెళ్ళిపోతుందన్నకంగారుతో అప్పుడు నోరు విప్పాడు. " రజనీ సూటిగా చెప్పేస్తున్నాను. నిన్ను పెళ్ళిచేసుకుందామని ఉంది. అత్తయ్యతో మాట్లాడనా ఈవిషయం?" రజని కళ్ళల్లో కనిపించిన

ఆశ్చర్యం చూసి అది సహజమే కదా అనుకున్నాడు.కానీ తర్వాత ఆమె ఇచ్చే సమాధానం తనకి ఆశ్చర్యం కలగజేస్తుందని ఊహించలేదు. " వద్దు." చాలామృదువుగానే చెప్పిందికానీ స్థిరంగాపలికింది. అడగకుండా ఉండలేకపోయాడు నీకు ఇష్టం లేదా అని. ఔనన్నట్టుగా తల ఊపింది. ఇలాంటి పరిస్థితి ఎదురవడం ఆమెకి ఇబ్బందికరంగానే ఉంది. ఎవరినైనా ప్రేమించిందేమో అన్నఅనుమానం వచ్చిఇంతదాకా వచ్చాక ఇంక ఆ సంగతి అడిగేస్తే తప్పులేదని అనిపించింది. " లేదు చక్రధర్. అమ్మానాన్నగార్లు చూసిన సంబంధమే చేసుకుంటాను." "మరైతే అత్తయ్యతో మాట్లాడతానంటే వద్దంటావెందుకూ" ఆడవాళ్లమనసు అర్థంచేసుకోవడం కష్టమని ఇందుకే అన్నారేమో విసుగుని కప్పిపుచ్చుకుంటూ మామూలుగా ఉండడానికి ప్రయత్నించాడు. "నేను చెప్పేది నువ్వు సరిగ్గా అర్థం కుంటావనే ఆశిస్తున్నాను చక్రధర్. నాకు మీ కుటుంబంలో ఎవరి మీదా ఏ కోపం లేదు. అంతమాత్రంచేత నిన్ను పెళ్ళిచేసుకునే ధైర్యం నాకు లేదు. మీ అంతస్తుకి మేము సరితూగమని ఇన్నేళ్ళుగా మమ్మల్ని దూరం పెట్టింది అత్తయ్య. రాకపోకలు తను ఆపుచెయ్యడమే కాదు పొమ్మనలేక పొగపెట్టినరీతిలో మాచేత కూడా ఆపుచేయించింది. మమ్మల్నిఎంత చులకనగా చూస్తుందో పెద్దయ్యాక నీకూ అర్థమయ్యేఉంటుందికదా నేను చెప్పక్కర్లేదు. అటువంటప్పుడు ఇంతకాలం తర్వాత నువ్వు రాకరాక మాఇంటికి వచ్చి తిరిగి వెళ్ళాక నన్నుపెళ్ళి చేసుకోదల్చుకున్నానని అత్తయ్యతోచెప్తే అది నీ స్వంత అభిప్రాయంగా ఆవిడ తీసుకోదని నేను ఖచ్చితంగా చెప్పగలను. అసలే ఆవిడ దృష్టిలోచులకన అయిపోయిన మేము మరింత దిగజారిపోయినవాళ్లమవుతాము." "ఎందుకలా అనుకుంటున్నావు?" " పెద్దయ్యాక నువ్వు మాఇంటికి రావడం ఇదేకదా! నిన్నుమేము బుట్టలో వేసుకున్నామంటుంది. పెళ్లికి ఒప్పించామంటుంది. జీవితాంతం ఆవిడకి ఆ అభిప్రాయం ఉండిపోతుంది. నేను ప్రశాంతంగా ఉండలేను. నేనే కాదు మన ముగ్గురి జీవితాల్లోనూ మనశ్శాంతి ఉండదు.అలాంటి పరిస్థితి కోరి కోరి తెచ్చుకోవడం అవసరమంటావా? ఇలా చెప్పవలసివచ్చినందుకు నాకు చాలా బాధగానే ఉంది చక్రధర్. దయచేసి ఏమీ అనుకోవద్దు. కిందకి వెళ్దామా ఇంక" మౌనంగా రజని వెనక మెట్లు దిగాడు చక్రధర్. సాయంత్రం తినడానికి ఏవేవో రకరకాలు చేసితినమంటున్న అత్తయ్యని తదేకంగా చూశాడు మళ్ళీ వీళ్ళని ఎప్పుడు కలుస్తానో అనుకుంటూ. నాలుగు రోజులు ఉండమని ముగ్గురూ కూడా ఎంత చెప్పినా పనులున్నాయి అంటూ బయల్దేరిపోయాడు. తను చేసిన తీపి కారం ఫలహారాలు ప్లాస్టిక్ డబ్బాల్లో సద్ది ఒక సంచీలో పెట్టి వెళ్ళగానే అమ్మకియ్యి అంది కమల. ఆటో పిలుచుకొచ్చి తనుకూడా బస్ స్టాండ్ కి వచ్చాడు శంకరం. బస్ రావడానికింకా కొంచెం సమయం ఉంది. అమ్మ చెప్పి పంపిన అసలు విషయం డబ్బుసంగతి ఎలా ప్రస్తావించాలో అర్థంకాలేదు. సరిగ్గా అప్పుడే చక్రధర్ రెండుచేతులూ పుచ్చుకున్నాడు శంకరం" మీ నాన్నకి మరీమరీ ధన్యవాదాలు చెప్పానని చెప్పు. మీ అత్తయ్యకి విజయవాడలో సర్జరీ చేసినప్పుడు ఏదో పనిమీద విజయవాడ వెళ్తున్నమీ మేనమామ చేత నాకు ఇమ్మని డబ్బు పంపించాడు మీ నాన్న.అదృష్ట వశాత్తూ నాకు అప్పటికే డబ్బు సమకూరింది. అందుకని నాన్న పంపిన డబ్బు తీసుకోలేదు నేను. తిరిగి మీనాన్నకి ఇచ్చేసెయ్యమని అప్పుడే చెప్పేశాను. తీసికెళ్లిపోయాడాయన. తిరిగి పంపించేస్తున్నందుకు క్షమార్పణ అడిగానని కూడా చెప్పమన్నాను. మళ్ళీఇంకోసారి నువ్వుకూడా చెప్పు మీ నాన్నకి క్షమించమని అడిగానని." చక్రధర్ కి నోటమాటరాలేదు. మేనమామ ఒక రూపంలా కాదు ఒక గోడలా ఆత్మీయతకి అడ్డుగోడలా కనిపించాడు. " ఇప్పుడీ సంగతి ఎందుకు ప్రస్తావించడం అని నువ్వు అనుకోవచ్చు. కానీ మీ ఇంటికి మేము రావడంగానీ మాఇంటికి మీరు రావడంగానీ ఏదీ జరిగేందుకు ఆ ఘడియ రాలేదు. వ్యక్తిగతంగా ఈ విషయం చెప్పాలని ఎదురు చూస్తున్ననాకు అవకాశం ఇచ్చావు నువ్వు. నీకు కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను." శంకరం మావయ్య కళ్ళల్లోకి చూస్తుండిపోయాడు చక్రధర్. మనసు మూగపోయినట్లయింది.

❖❖❖❖❖

# స్వీట్ లెస్ భారత్

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్



సదానందం పేరు వినగానే ఎప్పుడూ ఆనందంగా వుంటాడనే అర్థం వస్తుంది. నిజంగానే సదానందం ఎప్పుడు అందర్లో నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా వుంటాడు. అదేదో సినిమాలో నవ్వొస్తే ఎవరైనా నవ్వుతారు, ఏడుపొస్తే నవ్వేవాడే హీరో అంటుంది దివ్యవాణి రాజేంద్రప్రసాద్ తో. అలా ఏడుపొచ్చినా, బాధొచ్చినా నవ్వుతూనే వుంటాడు సదానందం. అసలెప్పుడూ నవ్వుతూ ఆనందంగా వుండాలనే తనకా పేరు పెట్టారు తలిదండ్రులు. చెల్లెలికి నిత్యానందిని అనీ పేరు పెట్టారు.

అలాగే స్వీట్లు కూడా ఆనందానికి సంకేతం. ఎవరింటికన్నా వెళ్ళినప్పుడు, శుభకార్యాలలోను స్వీట్లు తప్పనిసరిగా పెడతారు.

ఎప్పుడూ ఆనందంగా వుండే సదానందానికి కూడా స్వీట్లంటే పిచ్చి పిచ్చిగా ఇష్టం. ప్రతిరోజూ స్వీట్లు తినకపోతే వుండలేడు. అందులోనూ చక్కగా సోఫాలో కూచుని నాలుగైదు రకాల స్వీట్లు ప్లేట్ నిండా పెట్టుకుని తింటూ టి.వి. చూడడం మరీ మరీ ఇష్టం. దానికి తగ్గట్టు భార్య సరళ వంట బాగా చెయ్యడమే కాక, కొన్ని స్వీట్లు చాలా బాగా చేస్తుంది. ఆవిడ చేతివంట తిన్నవాళ్ళెవరూ జన్మలో మర్చిపోరు. అంత అద్భుతంగా వుంటాయి ఆవిడ వంటలు. మైసూర్ పాక్ బజారులో లానే బాగా చేస్తుంది.

సదానందానికి ఆవిడ చేసే మైసూర్ పాక్, బాదుషా అంటే చాలా ఇష్టం. అందుకే ఎప్పుడూ చేసుంచమంటాడు. పెద్ద స్టీలు డబ్బా నిండా మైసూర్ పాక్ లు చేయించమంటాడు. చాలా బాగా చేస్తే, టిఫిన్ లో ఉప్మా, స్వీట్ లో మైసూర్ పాక్ చెయ్యడం అంత తేలిక మరొకటి లేదు. అంత రుచి దేనికీ లేదు. చెయ్యడం చేతకాకపోతే అంత ఘోరము లేదు. ఎప్పుడైనా సరళ మైసూర్ పాక్ చేయకపోతే స్వీట్ షాపు నించైనా తెచ్చుకునుంచుకుంటాడు. అతని దృష్టిలో స్వీట్ తినని జన్మ వృథా. అలా స్వీటంటే పంచప్రాణాలు సదానందానికి.

ఎప్పటిలాగే రాత్రి భోజనం చేసి మైసూర్ పాక్ తింటూ టి.వి. చూస్తున్నాడు. తొమ్మిది గంటలు అయిందని న్యూస్ చానెల్ పెట్టాడు. అంతే! తింటున్న స్వీటు చేదుగా మారి చేజారిపోయింది. తను వింటున్నది నిజమా, అబద్ధమా అనుకుని అన్నీ న్యూస్ ఛానెల్స్ చూసాడు. సందేహం లేదు, తను విన్నది నిజమే. ఏమిటా వార్త అంటే............

నవంబరు ఎనిమిదవ తేదీ అర్థరాత్రి పన్నెండు గంటలనించి ఆహారశాఖ మంత్రిగారు దేశమంతా స్వీట్లు నిషేధించారు. దేశంలో ఎక్కడా, ఎవరూ సుగర్ జబ్బుతో బాధ పడకుండా అందరూ ఆరోగ్యంగా వుండాలని, చిరకాలం హాయిగా బతకాలని షుగర్ లెస్ దేశంగా మార్చాలని, ఆహారశాఖామంత్రి గారు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారట. ఇంకో ప్రత్యామ్నాయం ఏమిటంటే అంతగా స్వీట్లు తినకుండా వుండలేని వాళ్ళు వారానికొకసారి రెండు బెల్లంతో చేసిన మరమరాలుండలు గాని, పల్లీ వుండలు గాని రెండు మాత్రమే తినచ్చు. అసలే చంటాడు నాలుగేళ్ళ పిల్లాడు తేజాకి స్వీట్లంటే చాలా ఇష్టం. స్వీట్ లేందే ఆరున్నొక్క రాగం ఆలపిస్తాడు. వాడికేమిటి, అసలు సదానందమే వుండలేడు. బర్ఫీ, కాజా, జిలేబి, జాంగ్రి, లడ్డు, మైసూర్ పాక్, రసమలాయ్, ఇలా స్వీట్లన్నీ షాపునించి తెచ్చుకుని తింటూంటాడు. సరళ చెబుతూనే వుంటుంది, అన్నీ స్వీట్లు తినద్దు, సుగర్ వ్యాధి వస్తుంది అని. అయినా వినడు. అసలు స్వీట్ లేని జీవితం వృధా అనుకుంటాడు. తన ఇంటికి స్వీట్ హోమ్ అని కూడా పేరు పెట్టుకున్నాడు.

అలాంటి సదానందానికి స్వీట్లు రద్దు చేస్తున్నట్లు వార్త చూసి చాలా బాధ పడ్డాడు.

అందులో మర్నాడు ఆదివారం. స్వీట్స్ షాపుకెళ్ళి వారానికి సరిపడా తెచ్చేస్తాడు సదానందం. రెగ్యులర్ గా తీసుకుంటాడని సదానందానికి కొంచెం తక్కువ రేటుకిస్తాడు షాపతను.

అందుకే ఆదివారం రాగానే తృప్తిగా భోజనం చేసి, స్కూటరేసుకుని స్వీట్ షాపు కెళ్ళాడు సదానందం.

'ఒక అరకిలో కాజాలు, అరకిలో బూందిలడ్డు, అరకిలో బాధుషా, అరకిలో మైసూర్ పాక్, అరకిలో జాంగ్రి ఇవ్వవయ్యా.' అన్నాడు.

'సారీ సర్! స్వీట్స్ ఎవరూ తినకూడదని ఆహారశాఖామంత్రి గారు బేన్ చేసారు కదా! మీరు టి.వి. చూడలేదా? అర్థరాత్రి నించే అమలులోకి వచ్చింది.'

'అర్థరాత్రి నించే కదా అమల్లోకి వచ్చింది? ముందర చేసిన స్వీట్లుంటాయి కదా?'

'సారీ సార్! స్టాక్ అయిపోయింది.'

నిరాశగా ఇంటికొచ్చాడు సదానందం. అంతకు ముందర తెచ్చుకున్న స్వీట్లు వుంటే కొంచెం కొంచెం దాచుకుని తింటూ, టి.వి. చూస్తుంటే కనిపించింది న్యూస్ ఛానెల్స్ లో. క్యూల్లో నిలబడి స్వీట్ షాప్స్ దగ్గర బారులు తీరి నుంచున్నారు. ప్రతిరోజూ ఉదయం నించి రాత్రి పదిగంటల దాకా క్యూలో నిలబడ్డవాళ్ళని న్యూస్ ఛానల్ వారు ఇంటర్వ్యూ చేస్తున్నారు. 'స్వీట్లు తినకూడదన్నారుగా? మీకు తినాలనిపిస్తోందా?'

'ఇవాళ మా అమ్మాయి పెళ్ళి చూపులు. స్వీట్లు ఏమన్నా దొరుకుతాయేమో అని ఉదయం ఆరుగంటలకి వచ్చా. ఇప్పుడు ఒంటిగంటయింది. ఇంతవరకు ఇంకా క్యూ తగ్గలేదు.' అంటూ బ్యాగ్ లో తెచ్చుకున్న మంచినీళ్ళు గడగడా తాగాడు. టి.వి. యాంకర్ ఇంకా కొంతమందిని ఇంటర్వ్యూ చేస్తూనేవుంది.

ఆమర్నాడు ఉదయం ఆరుగంటలకే స్నానాదికాలు పూర్తి చేసుకుని స్వీట్లు తెచ్చుకుందామని స్వీట్ షాపుకెళ్ళాడు సదానందం. అప్పటికే చాంతాడంత క్యూ వుంది. తనవంతు వచ్చాక డబ్బులు చెల్లించేసరికి షాపతను రెండు చిన్న పేకెట్లు చేతిలో పెట్టాడు. ఇవి కాస్తా చాలవు. రెండు కే.జి.లు ఎస్సార్టెడ్ స్వీట్లు అన్నీ కలిపి కట్టు.' అన్నాడు. అతడు పెర్రివాడిని చూసినట్లు చూసి, 'గవర్నమెంట్ రూల్సు ఒప్పుకోవు సార్. మనిషికి నాలుగు వుండలు తప్ప రావు.' అన్నాడు.

'ఉండలా? ఏం ఉండలు? స్వీట్లు కావా?'

'మరమరాలుండలు రెండు, పల్లీ వుండలు గాని, నువ్వుండలు గాని రెండు.'

ఉసూరుమంది సదానందం మనసు. స్వీట్లంటే ఇవా? ఛీ, ఉదయం నించి క్యూలో నుంచున్నది ఈ మరమరాలుండలు, పల్లీ వుండలు తీసికెళ్ళడానికా? అప్పటికే గొంతెండి పోయింది. బ్యాగ్ లో వాటర్ బాటిల్ తీసుకుని వాటర్ తాగాడు.

ఆ షాపతనిచ్చిన ఉండలు తీసుకుని ఇంటికి చేరాడు. అసలే ఆదివారం. ఆ రాత్రి ఇంచక్కగా పాకిస్తాన్, ఇండియా క్రికెట్ మ్యాచ్ చూద్దామని టి.వి. ఆన్ చేసాడు. ఇండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇవాళ తన ఫ్రెండు గోపాలం కూడా వస్తానన్నాడు. ఎలా అయినా, క్రికెట్ ఫ్రెండుతో చూస్తుంటే, అందులోనూ ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ చూడడమంటే ఆ కిక్కే వేరప్పా!

ఇంచక్కగా మైసూర్ పాక్ తింటూ క్రికెట్ చూడటమంటే మహా సరదా సదానందానికి. ఇప్పుడు షాప్ లో స్వీట్లు కూడా వుండటల్లేదు. సరళని మైసూర్ పాక్ చెయ్యమంటే, 'నే చేయలేను బాబూ. అక్కడే నుంచుని ఎటూ తల తిప్పకుండా కలుపుతూ వుండాలి. మీరేమో కె.జి. తెచ్చి చెయ్యమంటారు. నాకేమో కలపలేక చేతులు లాగుతున్నాయి.' అంటూ చెయ్యలేనని చేతులెత్తేసింది.

అవును పాపం! ఉప్మా చేసినా, మైసూర్ పాక్ చేసినా కలుపుతూ వుండాలి. ఉప్మాకి తగ్గ నూనె వేసి, కలుపుతూ నూనె పొయ్యకపోతే ఉండ కట్టేస్తుంది. మైసూర్ పాక్ అయినా, ఏ మాత్రం తేడా వచ్చినా, తినడానికి పనికిరాక రాయిలా తయారవుతుంది.

'అయినా ఇంట్లో కూడా స్వీట్లు చేసుకు తినకూడదని పేపర్లో చదివాను. మీరా వార్త చూడలేదా?'

ఇంతలో గోపాలం వచ్చాడు క్రికెట్ చూడటానికి. మంచి జోరు మీద సాగుతోంది ఆట. ఇండియా బాగా ఆడుతోంది. వాళ్ళు సిక్సర్ కొట్టినప్పుడల్లా గోపాలం, సదానందం గట్టిగా చప్పట్లు కొడుతూ ఈలలేసి డాన్సు చేస్తున్నారు. ప్రకటనలొస్తుంటే ఓ మరమరాలుండ గట్టిగా కొరికాడు సదానందం. ఆ రాయిలా వున్న మరమరాలుండ కొరికేసరికి అసలే కదులుతున్న పన్ను వూడొచ్చి నొప్పితో లబోదిబోమన్నాడు. గోపాలానికి పల్లీవుండ ఇవ్వబోతే వద్దని తను తెచ్చుకున్న మిక్సర్ తినసాగాడు. సరళ ఇద్దరికీ కాఫీ ఇచ్చింది. కాఫీ తాగుతూ 'ఏమిటింతచేదుగా ఇచ్చావు కాఫీ? పంచదార వెయ్యలేదా?' అడిగాడు సరళని సదానందం.

'కాఫీలో కూడా పంచదార వేసుకోకూడదని చెప్పారుగా ఆహారశాఖామంత్రి గారు? స్వీట్ లెస్ దేశంగా మార్చేస్తున్నారుగా?' అంది సరళ.

ఇండియా బాగా ఆడి మూడువందల యాభై పరుగులు చేసింది. ఇంతలో టి.వి.లో న్యూస్ చూస్తూ సదానందం ఒక్కసారిగా గుండెలు బాదుకున్నాడు.

పాపం క్యూలో నిలబడ్డ మధ్యతరగతి, పేద ప్రజలు పల్లి వుండలు, మరమరాలుండలు, నువ్వుండలు తెచ్చుకు తింటుంటే, అవే పెళ్ళిళ్ళలోను పెడుతుంటే, మరోపక్క కోటీశ్వరులు, మంత్రులు పెళ్ళిళ్ళలో సుబ్బరంగా అన్నీ రకాల స్వీట్లూ తింటున్నారు. గదినిండా స్వీట్లే స్వీట్లు! కాజాలు, బాదుషాలు, మైసూర్ పాక్ లు, జాంగ్రీలు, లడ్డూలు, అరిసెలు, ఇలా ఒకటేమిటి అన్నిరకాల స్వీట్లు గదుల్లో గుట్టలు గుట్టలుగా పోసున్నాయి. పెద్ద పెద్ద స్వీట్ షాపుల్లో లోపల అనేక రకాల స్వీట్లు! అవన్నీ డబ్బున్న వాళ్ళకే ఇస్తున్నారు. మరోపక్క మధ్యతరగతి వాళ్ళు, కిందితరగతి వాళ్ళకి ఎండలో గంటలతరబడి క్యూలో నిలబడితే స్వీట్లు లేవంటూ, నాలుగు మరమరాలుండలు, పల్లి వుండలు, నువ్వులుండలు ఇస్తున్నారు. ఎంత అన్యాయం? ఆ ఆరోగ్యశాఖామంత్రి గారు షుగర్ వ్యాధి నిర్మూలించి, స్వీట్ లెస్ కంట్రీ గా చేస్తానని, స్వీట్లు అమ్మరాదని, ఎవరూ స్వీట్లు తినకూడదని చెప్పి, ఇలా అడ్డదారిలో డబ్బున్న కోటీశ్వరులు, వ్యాపారవేత్తలు, మంత్రులు యధేచ్ఛగా స్వీట్లు కొనుక్కు తింటుంటే ఏం పట్టించుకోరా? మధ్యతరగతి వాళ్ళు, పేదవాళ్లు స్వీట్లు తిననీకుండా వాళ్ళ నోట్లో మట్టి కొడతారా? చూస్తా! ఇవాళ అన్నిరకాల స్వీట్లు కొని తెచ్చి తినకపోతే నా పేరు సదానందమే కాదు.' అంటూ, 'సరళా! ఆ సంచీ ఇలా పట్రా. షాపుకెళ్ళి స్వీట్లు తెస్తా.' అంటూ గావుకేక పెడితే సరళ కంగారుగా వచ్చి,

'ఇదిగో మీ సంచి. ప్లాస్కులో కాఫీ పోసాను. ఇదిగో వాటర్ బాటిల్. అన్నీ నిండుకున్నాయి. ఇవాళన్నా క్యూలో నిలబడి డబ్బు తీసుకురండి. లేవండి, లేచి త్వరగా వెళ్ళండి.' అంటూ సంచి, ప్లాస్కు, వాటర్ బాటిలూ అందించింది.

'ఏమిటి, డబ్బు తీసుకురావాలా? మన ఆహారశాఖామంత్రి గారు షుగర్ పేషెంట్లు లేకుండా స్వీట్ లెస్ కంట్రీ చేస్తానని స్వీట్లు బ్యాన్ చేశారు కదా?'

'హు! కలగన్నారా ఏమిటీ? గట్టిగా అనమాకండి. ఆ రోజులూ వస్తాయేమో! అసలే మీకు స్వీట్లంటే ఇష్టం. ఇప్పుడు ఇంట్లో ఒక్క రూపాయి లేదు. ఏ.టి.ఎమ్.కో, బ్యాంకుకో వెళ్ళి క్యూలో నిలబడి ముందర డబ్బు తీసుకురండి.'

సదానందం కాఫీ పోసిన ప్లాస్కు, టిఫిన్ బాక్సు, మంచినీళ్ళ బాటిలు సర్దుకుని, సంచి బుజాన వేసుకుని స్కూటరెక్కి డబ్బుకోసం బయలుదేరాడు.

ఈ కథానిక గతంలో జనవరి 11 2018 ఆంధ్రభూమి వారపత్రికలో ప్రచురితమైంది. కథను వాహిని లో ప్రచురించుటకు అనుమతించిన రచయిత్రి శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారికి, ఆంధ్రభూమివారికి కృతజ్ఞతలు. కథను వాహిని లో ప్రచురించుటకు అనుమతించిన రచయిత్రి శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి గారికి, ఆంధ్రభూమివారికి కృతజ్ఞతలు.

Written by: Smt.Peyyeti Sridevi,
B-44, D.K. Enclave,
Miyapur,
Hyderabad-500049.
Ph: 040 - 23042400, 9182413327.

# మాధవసేవ

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

మానవసేవే మాధవసేవ అట! ఆ సూక్తి వింటే మాధవరావుకి ఒళ్ళు మండిపోతుంది. తన్ను మాలిన ధర్మమేమిటి? ఈ భూగోళమంతా డబ్బు చుట్టూ పరిభ్రమిస్తోంది. పశువుకి తిన్నది బలం, పురుషుడికి జేబులో ఉన్నది బలం. జేబులో పైసా లేకపోతే చివరికి భార్య కూడా మర్యాదగా చూడదు. అంతేకాదు, మనిషి బ్రతకాలన్నా లక్షల్లో డబ్బు కావాలి, చావాలన్నా ఆస్పత్రులకి లక్షలు గుమ్మరించి చావాలి. ఈ పరిస్థితుల్లో ఒత్తిళ్ళు, చికాకులు భరిస్తూ, కష్టపడి ఒక్కొక్క రక్తపుచుక్క ఓడ్చి సంపాదించిన సొమ్ము పరులకి ఎందుకు ధారపోయాలి? ఇంక బిచ్చగాళ్ళయితే మరీ అన్యాయం. వాళ్ళకి లాభసాటి వృత్తి అడుక్కోవడం. వారి రోజువారీ సంపాదనే వేలల్లో వుంటుందట. వాళ్ళకి బ్యాంకుల్లో కాతాలు, ఆస్తులు శుభ్రంగా ఉంటాయట. అటువంటప్పుడు వారి ఎడల జాలి ఎందుకు చూపించాలి? బాబూ, పైసా ధర్మం చెయ్ బాబూ అని అడుక్కునే రోజులు పోయాయి. ఇప్పుడు రూపాయి బిళ్ళ వేసినా హీనంగా చూస్తున్నారు. ఏం, వాళ్ళు కూడా కష్టపడి సంపాదించుకోలేరా?

మాధవరావు నవయువకుడు. సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా ఒక పేరున్న ఆఫీసులో పనిచేస్తున్నాడు. అతడి జీతం 200 K. భార్య హైమవతి కూడా ఉద్యోగం చేస్తోంది. అతడికి ఒక బాబు, ఒక పాప. బాబు పేరు అమోఘ్. పాప పేరు ఆదిత్రి. ఇద్దరూ ఇంటర్నేషనల్ స్కూల్లో చదువుతున్నారు. వాళ్ళ చదువుల కోసం అతడికి ఏడాదికి దాదాపు రెండు లక్షల పైచిలుకు ఖర్చు అవుతుంది. అతడికి హైటెక్ సిటీలో 3 బెడ్ రూమ్ అపార్ట్ మెంట్ వుంది. అందులోనే అతడు నివాసముంటున్నాడు. అది కోటిన్నర పెట్టి కొన్నాడు. దాని నిమిత్తమై బ్యాంకులో అప్పు కూడా తీసుకున్నాడు. అతడి తండ్రి పేరు భూమయ్య. ఆయన ఒక సాధారణ రైతు. మాధవరావుకు ఒక అన్న ఉన్నాడు. అతడి పేరు యాదగిరి. అతడికి భూమయ్య తన తండ్రి పేరే పెట్టుకున్నాడు. తనకి వ్యవసాయం పనుల్లో చేదోడు వాదోడుగా వుండడం కోసం చిన్నప్పట్నించీ యాదగిరిని తనతో పొలానికి తీసుకుపోతుండే వాడు. అందువల్ల యాదగిరి అసలేమీ చదువుకోలేదు. ఐతే వాళ్ళూ, వీళ్ళూ కేకలేసిన మీదట రెండో కొడుకు అయిన మాధవరావుని మాత్రం బడిలో వేసి చదువు చెప్పించాడు. అదృష్టం బాగుండి, మాధవరావు కూడా కష్టపడి చదువుకునే వాడు కావడం వలన, అతడికి చదువు బాగా అబ్బి, ఎమ్.టెక్. చేసి మంచి ఉద్యోగంలో స్థిరపడ్డాడు. భూమయ్య తన పెద్దకొడుకుతో స్వస్థలమైన కొప్పర్రు అనే పల్లెటూర్లోనే వుంటాడు. మాధవరావుకి హైదారాబాద్ లో ఉద్యోగం. మాధవరావుతో హైదారాబాద్ రావడానికి భూమయ్య ఎటూ అంగీకరించడు. మాధవరావు కూడా ఆయనను తన దగ్గిర వుండమని ఎప్పుడూ అడగలేదు. మాధవరావుకు ఒక చెల్లి కూడా వుంది. పేరు మహాలక్ష్మి. ఆమెను భూమయ్య తమ ఊరిలోనే, తమ స్థాయిలోనే ఉన్న ఒక సాధారణ రైతుకుటుంబానికి కోడలిగా పంపాడు. ఆమె భర్త పేరు రోశయ్య. భూమయ్య ఉన్నదానితోనే సంతృప్తిగా జీవించే మనిషి. అందుకని మాధవరావుని ఎప్పుడూ తనకింత డబ్బు కావాలని అడగలేదు. తన తండ్రి, అన్న, చెల్లెలు అందరూ బాగానే బతుకుతున్నారు కనక తను డబ్బు పంపడం ఎందుకులే అని మాధవరావు ఎన్నడూ వాళ్ళకి ఒక్క రూపాయి కూడా పంపిన పాపాన పోలేదు.

మాధవరావు తలిదండ్రులకి, తనవాళ్ళకే కాదు, స్నేహితులకి కూడా ఎప్పుడూ ఒక్క రూపాయి ఖర్చు పెట్టడు.అడుక్కునే వాళ్ళంటే అతడికి అసహ్యం. అందుకని ఎవరికీ బిచ్చం వెయ్యడు. దానికి అతడి కారణాలు అతడికి ఉన్నాయి. అవేమంటే.......

ఒకసారి మాధవరావు స్నేహితుడు అయిన సుందరం మాధవరావు దగ్గరకి వచ్చి అన్నాడు, ' మాధవా, సడెన్ గా నాకో

ఇబ్బంది వచ్చిపడిందిరా. నా భార్యకు సివియర్ గా బ్లీడింగ్ అవుతోంది. అర్జంటుగా ఆస్పత్రిలో జాయిన్ చెయ్యాలి. ఒక అయిదువేలుంటే సాయం చెయ్యిరా. నెలాఖరున ఇచ్చేస్తాను.'

మాధవరావు కాదనలేక ఇంట్లోకి వెళ్ళి ఐదువేలు తీసుకువచ్చి అతడికి ఇచ్చాడు. రెండు నెలలైనా సుందరం ఆ బాకీ తీర్చలేదు. మాధవరావుకి అడగడానికి మొహమాటం వేసింది. వాళ్ళ ఆఫీసులో ప్యూను అయిన ఫకీరయ్య మాధవరావు గంభీరంగా వుండడం చూసి, 'ఏమిటి సార్? అల్లా వున్నారు?' అని అడిగాడు. మాధవరావు జరిగింది చెప్పాడు. ఫకీరయ్య పకపకా నవ్వేశాడు. 'అయ్యో సారూ, మీరు ఎంత అమాయకులండీ? ఇలాంటి సినేమా కతలు చెప్పి ఆ సుందరం మన ఆఫీసులో అందరి దగ్గిరా డబ్బులు గుంజేసాడు. మీరొక్కరే ఆడి వలలో పడలేదనుకున్నాను. మిమ్మల్ని కూడా పడగొట్టేసాడా?'

మాధవరావుకి మనసు ఉసూరుమంది. మరొకసారి స్కూటరు మీద ఆఫీసుకి వెడుతూంటే రోడ్డు మీద కుంటుకుంటూ వెళ్తున్న ఒకతను లిఫ్ట్ కావాలని చెయ్యి ఎత్తాడు. అతడిని చూసి జాలి వేసి మాధవరావు స్కూటరు ఆపి అతడిని ఎక్కించుకుని 'ఎక్కడికి వెళ్ళాలి?' అని అడిగాడు. 'మీరెక్కడ దింపేసినా సరేనండి.' అన్నాడు అతడు. 'అదేమిటయ్యా, అసలు నువ్వెక్కడికెళ్ళాలి?'

అతడు జాలిగా అన్నాడు, 'ఏం చెప్పమంటారు సార్? నేను నిజామాబాద్ లో నేషనల్ సీడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లో పనిచేస్తున్నాను. మాది అమలాపురం. మా నాన్నగారికి చాలా సీరియస్ గా వుందని, ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అమలాపురం వచ్చి చేరుకొమ్మని ఫోను వచ్చింది. నిజామాబాద్ నుంచి వస్తూంటే రైల్లో టాయిలెట్ కి వెళ్ళినప్పుడు అక్కడ జేబులోంచి పర్సు జారీ కమ్మోడ్ లో పడిపోయింది. ఇప్పుడు అమలాపురం వెళ్ళడానికి కూడా డబ్బులు లేవు. ఐనా బస్ స్టాండ్ కి వెళ్తున్నాను. కండక్టర్ కి నా అడ్రస్ ఇచ్చి, ఎక్కించుకొమ్మని బతిమాలుతాను. అంతకన్నా ఏం చెయ్యనండి? చివరి చూపన్నా దక్కాలని వెయ్యి దేవుళ్ళకి మొక్కుకుంటూ వెళ్తున్నాను.'

మాధవరావుకి మనసు కలుక్కుమంది. 'అమలాపురం వెళ్ళడానికి బస్ టిక్కట్టు ఎంత?' అడిగాడు.

అతడు 'నాలుగువందల అరపై రూపాయలండి.' అన్నాడు. వెంటనే మాధవరావు పర్సులోంచి అతడికి నాలుగు వందల అరపై రూపాయలు ఇచ్చి బస్ స్టాండ్ దగ్గిర దిగబెట్టాడు.

అతడు జేబులోంచి ఒక కాగితం తీసి దానిమీద తన చిరునామా వ్రాసి ఇచ్చాడు. అలాగే మాధవరావు చిరునామా, ఫోను నెంబరు వ్రాసుకున్నాడు. ' నేను అమలాపురం వెళ్ళగానే మీకు డబ్బు మనియార్డరు చేసేస్తానండి.' అన్నాడు.

మాధవరావు జేబులోంచి మరో వంద రూపాయలు ఇచ్చి, ' దారిలో ఏమన్నా తినడానికి కూడా కావాలి కదా? ఇది వుంచు.' అన్నాడు.

అతడు వంగి వంగి దణ్ణాలు పెట్టి వెళిపోయాడు.

మాధవరావు ఆఫీసు పని అయింతర్వాత సాయంత్రం ఇంటికి వెళ్తూంటే, మళ్ళీ ఆ కుంటి అతనే మరొక వ్యక్తి స్కూటరు మీద వెనకాల కూర్చుని వెళ్తూ కనిపించాడు. మాధవరావు నిర్ఘాంతపోయాడు. ఇంకా ఇలాంటివే అతడికి నాలుగైదు సంఘటనలు ఎదురయ్యాయి. అప్పటినించి ఎవరికీ సాయం చేయకూడదు. ఎవడికీ బిచ్చం కూడా వెయ్యకూడదు. అని

నిశ్చయించుకున్నాడు. అలాగే తన ఆఫీసులో పని చేస్తున్న మనోహర్ అన్న వ్యక్తిని అతడి తలిదండ్రులు, అన్నలు, అప్పచెల్లెళ్ళు పీడించి పీడించి నెల నెలా అతడి జీతంలో సగభాగం ఎగరేసుకుపోవడం గమనించాక మాధవరావుకి తన తలిదండ్రులు, అన్నయ్య, చెల్లెలు కూడా ఇలాంటి వాళ్ళే కదా అనిపించి వారికి ఏవిధమైన సాయము చేయకూడదు అని నిశ్చయించుకున్నాడు. ' నేను, నా భార్య, నా పిల్లలు. బస్, ఇదే నా ప్రపంచం. ఈ ప్రపంచంలోకి మరెవ్వరినీ అడుగు పెట్టనివ్వను.' అని గాఢంగా తీర్మానించుకున్నాడు.

రోజులు గడుస్తున్నాయి. నెలలు గడిచాయి. కొద్ది సంవత్సరాలు గడిచాయి. మాధవరావు తండ్రి గాని, అన్న గాని, చెల్లెలు గాని ఎప్పుడూ మాధవరావుని డబ్బు పంపమని అడగలేదు. అప్పుడప్పుడు క్షేమసమాచారాలు కనుక్కోవడానికి ఫోనులు మాత్రం చేసేవారు. ఐతే భూమయ్య మాత్రం ప్రతి సంవత్సరం తృణమో పణమో పొలం మీద వచ్చిన అయివేజు అంటూ పంపుతూ వుండేవాడు. మాధవరావుకి తన తండ్రి మీద నమ్మకం లేదు. బాగా పండించుకుని ఫలసాయం అంతా ఆయన అనుభవిస్తూ, అన్నకి, చెల్లెలికీ దోచిపెడుతూ, తనకి మాత్రం ఏదో నామమాత్రంగా పంపుతున్నాడు అని మనసులో ఊహించుకుంటూ ఉండేవాడు. మాధవరావుకి డబ్బు యావ పెరిగిపోయింది. ఒకరోజు తండ్రికి ఫోను చేసాడు, 'నాన్నగారూ, ఇక్కడ నా ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుంది. అపార్ట్ మెంట్ కొనుక్కోవడానికి తీసుకున్న అప్పు బాగా పెరిగిపోయింది. బ్యాంకువాళ్ళు కోర్టుకు వెళ్తామంటున్నారు. ఏం చెయ్యాలో తోచటల్లేదు. అందుకని మన పొలంలో నా వాటా అమ్మేసి అప్పు తీర్చెయ్యాలని అనుకుంటున్నాను. మీరేమంటారు?

భూమయ్య ఒక్కక్షణం మౌనంగా వున్నాడు. తరవాత అన్నాడు. ' చాలా సంతోషం నాయనా. అలాగే చెయ్యి. ఋణం వుంటే అది తీరేదాకా మనసుకు శాంతి వుండదు. నువ్వు ఎప్పుడు వస్తున్నావో చెబుతే ఈలోగా అందరికీ ఈ మాట చెవిని వేస్తాను. నువ్వు వచ్చాక అందరితో మాట్లాడి, ఎక్కడ ఎక్కువ సొమ్ము వస్తుందనుకుంటే అక్కడ బేరం సెటిల్ చేసుకుందువు గాని.'

' థాంక్స్ నాన్నగారూ. ఇవాళ సోమవారం కదా. నేను శుక్రవారం రాత్రి బయలుదేరి శనివారం ఉదయానికి కొప్పర్రు వచ్చేస్తాను.'

'వద్దు, వద్దు. నేను నలుగురికీ చెప్పాలి కదా. అందుకని నువ్వు పై శనివారం రా. ఏకంగా రిజిస్ట్రేషను చేసేసి డబ్బు పట్టుకెళ్ళిపోవచ్చు.'

'అలాగే నాన్నగారూ.'

మాధవరావుకి సంతోషమేసింది. తన తండ్రి ఇంత తేలిగ్గా ఒప్పుకుంటాడనుకోలేదు. నీకు వాటా ఎందుకివ్వాలని తిపిరీ పెడితే తనకి కోర్టుకు వెళ్ళే పరిస్తితి లేదు కదా! అమ్మయ్య, బాగానే వుంది అనుకున్నాడు.

నాలుగు రోజులు గడిచాయి. భూమయ్య అకస్మాత్తుగా మాధవరావుకి ఫోను చేసాడు. ' ఒరేయి బాబూ! నీ చెల్లెలు మహాలక్ష్మి మొగుడికి ఇవాళ గుండెనెప్పి వచ్చిందిరా. డాక్టర్లు బైపాస్ సర్జరీ వెంటనే చెయ్యాలంటున్నారు. దానికి లక్షా యాభయి వేలవుతుందట. నాకు ఇక్కడ ఎవరిదగ్గిరా అప్పు పుట్టే పరిస్తితి లేదు. అక్కడ నువ్వే నీకు తెలిసున్నవాళ్ళ దగ్గిర ఎలాగైనా అప్పు సంపాదించి వెంటనే కొప్పర్రు వచ్చెయ్యి. ఆపరేషను టైములో నువ్వు కూడా వుంటే మా అందరికీ ధైర్యంగా కూడా వుంటుంది.'

మాధవరావు మనసులో అనుకున్నాడు. 'అమ్మ ముసలోడా! ఎంత ప్లాను వేశావురా! నేను పొలం అమ్ముదామన్నాననని, వెంటనే ఇలా వంక చెప్పి ఎదురు నాదగ్గర డబ్బు గుంజుదామనుకుంటున్నావు కదురా? పాపం మహలక్ష్మి మొగుడికి గుండెనెప్పి వచ్చిందని అబద్ధమాడడానికి నీకు మనసెల్లా వచ్చిందిరా ముసలోడా?'

పైకి మాత్రం తండ్రితో ఫోనులో బాధగా అన్నాడు, 'అయ్యో అలాగా నాన్నా? నాకూ ఇక్కడ అప్పు పుట్టే పరిస్థితి లేదు. ఐనా గట్టిగా ప్రయత్నం చేస్తాను. ఏమన్నా డబ్బు సమకూడితే కనక వెంటనే బయల్దేరి కొప్పర్రు వచ్చేస్తాను.'

'అలాగే నాయనా.'

మాధవరావు అనుకున్నాడు, 'ఇంక ఇప్పుడు తండ్రితో మాట్లాడడం అనవసరం. ఓ పదిరోజులు పోయాక అప్పుడు మళ్ళీ పొలం అమ్మడం విషయం ప్రస్తావించవచ్చు.' తర్వాత మాధవరావు ఇంటికి ఫోను చెయ్యలేదు. నాలుగు రోజులు గడిచాయి. మళ్ళీ తండ్రి దగ్గరనించి ఫోను వచ్చింది. ఫోను ఎత్తనా వద్దా అని ఆలోచిస్తూనే ఫోను ఎత్తి 'హలో' అన్నాడు.

భూమయ్య ఏడుస్తూ ఫోనులో అన్నాడు, ' ఒరేయ్, మీ బావ మరి లేడురా. ఆ దేముడి దగ్గరకి వెళిపోయాడు. నువ్వు వచ్చేదాకా బాడీ వుంచుతాం. వెంటనే బయలుదేరి రా.'

మాధవరావు నిశ్చేష్టుడై పోయాడు. ఐతే తన తండ్రి చెప్పినది నిజమే నన్నమాట! ఎంత ఘోరం జరిగిపోయింది? వెంటనే తను డబ్బు తీసుకుని వెళ్ళివుంటే రోశయ్య బ్రతికి వుండేవాడేమో! అతడు మనసులోనే కుమిలిపోతూ ఇంటికి వెళ్ళి భార్యను, పిల్లలను తీసుకుని హడావిడిగా కొప్పర్రు బయలుదేరాడు.

రోశయ్య అంత్యక్రియలు ముగిశాయి. ఐనా పన్నెండవరోజు దాకా వుండాలి కదా? మాధవరావుకు తన తండ్రికి గాని, అన్నకు గాని, చెల్లెలికి గాని మొహం చూపించాలన్నా సిగ్గేస్తోంది. పైకి మాత్రం ఏడుస్తూ, 'ఎంత పని జరిగిపోయింది నాన్నా! నేను అడ్డమైన వాడి కాళ్ళు పట్టుకుని అడుగుతూనే వున్నాను. ఎవరూ మా దగ్గర డబ్బు లేదంటే మా దగ్గర డబ్బు లేదని దాటేస్తున్నారు. ఇదిగో, నిన్ననే, ఒక ఆసామీ తను డబ్బు సర్దుతానని, ఐతే వడ్డీ నూటికి ఐదు రూపాయలు అవుతుందని అన్నాడు. అయినా తీసుకోవడానికి సిద్ధపడ్డాను. ఇదిగో, ఇంతలో ఈ ఘోరం జరిగిపోయింది.' అని అబద్ధాలు చెప్పాడు.

భూమయ్య విచారంగా అన్నాడు, 'బాధ పడకు నాయనా. రోశయ్యకి ఆయుష్షు తీరిపోయింది. అతడు వెళిపోయాడు. మన చేతుల్లో ఏమీ లేదు నాయనా.'

మహలక్ష్మి కూడా వెక్కుతూ అంది, 'నువ్వల్లా బాధ పడకు అన్నయ్యా. నా రాత ఇలా వుంటే ఎవరు మాత్రం ఏం చెయ్యగలరు?'

మాధవరావు 'అమ్మయ్య, నా మాటలు ఇంట్లో అందరూ నమ్మేసారు.' అని స్తిమితపడ్డాడు. అయిదురోజులు గడిచాయి. రోజువారీ కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఇంతలో మాధవరావుకి తన ఆఫీసు నించి ఫోను వచ్చింది. ఒక ప్రోజక్టు వర్క్ నిమిత్తం ఒక టీమ్ ని న్యూజిలాండ్ పంపుతున్నారట. అందులో తన పేరు కూడా వుందిట. అర్జంటుగా వచ్చి వీసాకి అప్లై చెయ్యాలట. లేకపోతే తన స్థానంలో మరొకరిని పంపుతారట.'

మాధవరావు వెంటనే బయలుదేరి వస్తున్నానని వాళ్ళకి ఫోనులో చెప్పి, మళ్ళీ మూడు రోజుల్లో వచ్చేస్తానని తండ్రికి

చెప్పి, ఒక్కడూ హడావిడిగా హైదారాబాద్ వెళ్ళాడు. హైదారాబాద్ లో వీసాకి అప్లై చెయ్యడం సవ్యంగా జరిగిపోయింది. మాధవరావుకి చాలా ఆనందంగా వుంది అటువంటి మంచి ఆఫర్ వచ్చినందుకు. ఇంతలో మాధవరావుకి మరో ఫోను కొప్పర్రు నించి వచ్చింది. తన భార్య ఏడుస్తూ చెబుతోంది.

'ఏమండీ, మన అబ్బాయి ఇవాళ కళ్ళు తిరిగి పడిపోయాడు. డాక్టర్లు ఆపరేషను చేయాలంటున్నారు. ఇరవై వేలు అవుతుందట. వీళ్ళదగ్గర అంత డబ్బు ఉండదు. అందుకని మీరు డబ్బు తీసుకుని వెంటనే టాక్సీ చేసుకుని బయలుదేరండి. లేకపోతే మన బాబు మనకి దక్కడండీ.'

మాధవరావు ఆందోళనగా అన్నాడు, 'హైమా! నువ్వు కంగారు పడకు. నేను వెంటనే టాక్సీ చేసుకుని వచ్చేస్తున్నాను.' అతడు వెంటనే టాక్సీ చేసుకుని బయలుదేరాడు. అతడికి గుండెల్లోంచి దుఖం ఎగదన్నుకు వచ్చేస్తోంది. తను చేసిన నేరానికి దేవుడు తన కొడుక్కి శిక్ష విధిస్తున్నాడన్న మాట. 'భగవాన్! నా తప్పులన్నీ మన్నించు. నా కొడుకుని నాకు దక్కించు.' మాధవరావు దేవుడిని తలుచుకుంటూ దణ్ణాలు పెట్టేసుకుంటున్నాడు.

కొప్పర్రు చేరేసరికి రాత్రి పది అయింది. మాధవరావు తిన్నగా ఆస్పత్రికే వెళ్ళాడు. అక్కడ తన కొడుకు బెడ్ మీద పడుకుని నిద్ర పోతున్నాడు. పక్కన తన భార్య కుర్చీలో కూర్చుని కునికిపాట్లు పడుతోంది. మాధవరావు నెమ్మదిగా భార్యను తట్టి లేపాడు. హైమవతి ఉలిక్కిపడి లేచి భర్తని చూసి కళ్ళనీళ్ళు పెట్టుకుంది. మాధవరావు గాబరాగా అడిగాడు, 'హైమా! బాబుకి ఎలా వుంది? డాక్టర్లేమన్నారు?'

హైమ అంది, 'ఏమీ కంగారు పడకండి. బాబు క్షేమంగానే ఉన్నాడు. మధ్యాహ్నం ఆపరేషను చేశారు. అంతా సవ్యంగానే జరిగింది.'

మాధవరావు అడిగాడు, ' మరి డబ్బు?'

హైమ ఏడుస్తూ అంది, 'మనకి చేతినిండా డబ్బు వుండీ కూడా ఏమీలేని వాళ్ళలా అయిపోయాము. మీరు వచ్చేదాకా వుండడానికి కుదరదని డాక్టర్లు అన్నారు. ఆ పరిస్థితుల్లో మీ చెల్లాయి తన మంగళసూత్రం, చేతి గాజులు అమ్మించి డబ్బు సర్దుబాటు చేసిందండీ. 'ఆయనే లేకపోయాక ఈ మంగళసూత్రం, ఈ గాజులు నన్ను ఉద్ధరిస్తాయా? నాకు అమోఘ్ ప్రాణం ముఖ్యం. ముందు అర్జంటుగా ఇవి తీసికెళ్ళి అమ్మేయ్యండి.' అంటూ అమ్మించేసిందండీ.'

మాధవరావుకి దుఖం ఆగలేదు. ఏడుస్తూ వుండిపోయాడు.

రోశయ్య పెద్దకర్మ ముగిసింది. తండ్రి పొలం ఎప్పుడు అమ్ముదామురా?' అని మాధవరావుని అడిగితే, అతడు, 'వద్దు నాన్నా. మనం భూమితల్లిని నమ్ముకున్న వాళ్ళం. ఈ పొలం అమ్మద్దు. నేను ఎలాగో అలా నా అప్పు తీర్చేస్తాను. ఈ పొలంలో నాకు వాటా కూడా వద్దు. ఇక నించి దీనిమీద అయిపేజు నాకు ఇవ్వకండి. అన్నయ్య యాదగిరి కొడుకుని, చెల్లాయి మహలక్ష్మి కొడుకుని బాగా పైచదువులు చదివించండి. దానికి అయ్యే ఖర్చు నేను ఎలాగో ఒకలాగా భరిస్తాను. ఇంకనించీ ప్రతిఏడూ ఒక పదిరోజులన్నా నేను కొప్పర్రు వచ్చి మీ యోగక్షేమాలు చూసుకుంటూ వుంటాను. ఇన్నాళ్ళూ నేను నా ఉద్యోగం గొడవల్లో పడి మిమ్మల్ని సరిగా పట్టించుకోలేకపోయాను. ఇంకనించి అల్లా జరగదు. నన్ను క్షమించండి నాన్నా.' అని ఏడిచేసాడు.

ఇప్పుడు మాధవరావు జీవనవిధానం పూర్తిగా మారిపోయింది. ప్రతి గురువారం సాయిబాబా గుడికి వెళ్ళి అక్కడ పేదలందరికీ ఆహారపు పొట్లాలు పంచిపెడతాడు. నెలకొకసారి పిల్లల అనాథాశ్రమానికి వెళ్ళి అక్కడ పిల్లలకి బట్టలు, స్కూలు పుస్తకాలు మొదలైన అవసరమైనవన్నీ కొనిపెడతాడు. వృద్ధాశ్రమాలకి వెళ్ళి అక్కడి వృద్ధులతో కొంతసేపు గడిపి, వాళ్ళకి బట్టలో, పళ్ళో ఏవో ఒకటి తీసికెడుతూ వుంటాడు. రోడ్డు మీద ఎవరన్నా బిచ్చం అడుగుతే లేదనకుండా ఎంతోకొంత వాళ్ళ చేతిలో వేస్తాడు. 'వీళ్ళందరూ దొంగలండి. వీళ్ళదగ్గిర బోళ్ళు డబ్బు వుండి కూడా అడుక్కుంటారండి.' అని ఎవరన్నా అంటే, వీళ్ళు నాటకాలాడుతున్నారని నువ్వు వెయ్యడం మానేస్తే, ఒక్కొక్కసారి నిజంగా అవసరమున్నవాళ్ళకి నీ సహాయం అందక వాళ్ళ ప్రాణాలు కూడా పోవచ్చు. వందమంది అయోగ్యులకి నువ్వు బిచ్చం వేసినా పరవాలేదు. కాని ఒక్క యోగ్యుడికి నువ్వు దానం చెయ్యక, అతడు ప్రాణాలు కోల్పోతే, అప్పుడు నువ్వు భగవంతుడి దృష్టిలో అపరాధివవుతావు నాయనా.' అని వారికి హితబోధ చేస్తాడు. ఇప్పుడు అతడికి మానవసేవే మాధవసేవ అన్న సూక్తి అమృతప్రాయంగా తోస్తోంది. నలుగురికి సాయపడడంలో గల ఆనందమేమిటో అతడికి బాగా తెలిసివచ్చింది.

❖❖❖❖❖






❖❖❖❖❖






❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ



# క్యాన్సర్ -

**మూడున్నర అక్షరాల ఈ రాక్షసి గురించి ఓ నాలుగు విషయాలు.......**

డా. మూర్తి చెన్నాప్రగడ, సిడ్నీ

మానవ జాతికి తెలిసిన ప్రాణాంతక వ్యాధులలో ముఖ్యమైనది క్యాన్సర్. ప్రపంచ జనాభా లెక్కల అంకెలు చూస్తే మరణానికి దారి తీసే జబ్బులన్నిటిలో క్యాన్సర్ రెండవ స్థానంలో ఉంది. హృద్రోగ సంబంధిత వ్యాధుల తర్వాత క్యాన్సర్ వల్లే అధికంగా మరణాలు సంభవిస్తున్నాయి. మన దేశపు (ఆస్ట్రేలియా) లెఖ్ఖలు పరిగణిస్తే ఏటా దాదాపు 1 లక్షా 40 వేల మంది క్యాన్సర్ బారి కు గురి అవుతున్నారు. వీరిలో 47 వేల మంది దురదృష్టవశాత్తు ఈ మహమ్మారి వాత కు తమ ప్రాణాలు కోల్పోతున్నారు. అంతే కాదు క్యాన్సర్ వ్యాధి గ్రస్తులలో 32 శాతం మంది అయిదేళ్ళకు మించి జీవించరు అని అంచనా. క్యాన్సర్ వల్ల ఆ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య నష్టం, ధన నష్టం, ఆదాయ నష్టం, ప్రాణ నష్టం కలగడమే కాకుండా వారి కుటుంబ సభ్యుల పైనా , సహచరుల పైనా, సమాజం పైనా కూడా ప్రగాఢమైన ప్రభావం కనపడుతుంది. ఈ ప్రకారంగా క్యాన్సర్ ఒక వ్యక్తిగత సమస్య గానే కాదు, చాల ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య గా మనం గుర్తించాల్సి ఉంది.

అన్నింటికన్నా ముఖ్యమయిన విషయం ఏమిటంటే 30 శాతం క్యాన్సర్లు నివారించదగ్గవి. ఈ ప్రాణాంతక వ్యాధి గురించి తెలుసుకోవడం వల్ల, సామాజికావగాహన పెంచుకోవడం వల్ల ఈ వ్యాధి ని శీఘ్రంగా గుర్తించి, సకాలంలో సరైన చికిత్సనందించి నయం చేయడం గాని, వ్యాధి నిరోధక చర్యలు తీసుకోవడం గాని చేయ వచ్చు . తద్వారా ఈ వ్యాధి వల్ల కలిగే నష్టాలని కొద్ది పాటయినా అరి కట్టవచ్చు.

***క్యాన్సర్ అంటే ఏమిటి?***

మన శరీరంలో అవయవాలన్నిటిలోనూ జీవ కణాలున్నాయి. ఈ జీవ కణాలు ఒక క్రమ బద్ధంగా జీవన చక్రాన్ని అనుసరిస్తాయి. నియమ బద్ధంగా జీవక్రియ జరగడం, తదనుగుణంగా కణ విభజన, పెరుగుదల మున్నగునవి జరగడం సంభవిస్తుంది. కానీ ఈ జీవక్రియ కు ఛేదం కలిగి, అదుపు తప్పిన రీతిలో కణ విభజన, పెరుగుదల జరిగినప్పుడు క్యాన్సర్ సంభవిస్తుంది. దాని ఫలితంగా అవయవాల క్రమంలోనూ, వాటి పనిలోనూ మార్పులు ఏర్పడి సాధారణ శరీరావస్థ కు భంగం కలుగుతుంది. క్యాన్సర్ సంభవించిన అవయవాలలోనే కాక, ఈ క్యాన్సర్ కణాలు శరీరంలోని వేరే చోట్లకు కూడా వ్యాపించవచ్చు. త్వరితగతి లో పెరిగిన క్యాన్సర్ ఆ అవయవాలనంతా ఆక్రమించడం వల్ల వాటిని నశింప జేసి ప్రాణాలకి ముప్పు కలిగిస్తుంది.

***ఇలా ఎందుకవుతుంది? క్యాన్సర్ ఎందువల్ల కలుగుతుంది?***

వైద్య శాస్త్ర పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా దురదృష్టవశాత్తు ఈ ప్రశ్న కు ఇంకా సరైన సమాధానం లభించట్లేదు. అయితే ఇదమిద్ధంగా ఫలానా విషయం వల్ల క్యాన్సర్ కలుగుతుంది అని రూఢిగా చెప్పలేకపోయినా, మన శాస్త్రవేత్తలు తమ పరిశోధనల వల్ల కొన్ని విషయాలు కనుక్కొన్నారు - కొన్ని అంశాల వల్ల , కొన్ని చర్యల వల్లా క్యాన్సర్ కలిగే అవకాశాలు ఎక్కువవవచ్చు. ఉదాహరణకు అధికంగా సూర్యరశ్మికి బహిర్గతం అవడం వల్ల చర్మంలో మార్పులు కలిగి , చర్మ సంబంధిత క్యాన్సర్లు కలుగుతాయి. అలాగే ధూమపానం చేయడం వల్ల ఊపిరితిత్తుల లో క్యాన్సర్ కలిగే అవకాశాలు చాలా అధికం అవుతాయి. ఇటువంటి అంశాలని దృష్టి లో పెట్టుకుని తదనుగుణంగా జీవన విధానాలని అనుసరిస్తే క్యాన్సర్ బారిన పడే అవకాశాలను తగ్గించుకోవచ్చు. కొన్ని సందర్భాలలో జన్యుసంబంధిత వ్యాధి గ్రస్తులలో కొన్ని రకాల క్యాన్సర్లు కలగవచ్చు. వీటిని కొన్ని జన్యు పరీక్షల ద్వారా కనిపెట్టే అవకాశాలు ఉంటాయి.

***క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?***

క్యాన్సర్ ఒక నిర్దిష్టమైన వ్యాధి కాదు. క్యాన్సర్ సంభవించిన శరీర అవయవాన్ని బట్టి విభిన్నమైన వ్యాధి లక్షణాలు కనిపించవచ్చు. అయితే అన్ని రకాల క్యాన్సర్లకు కొన్ని సామాన్య లక్షణాలు కనిపించవచ్చు. ఇవి ముఖ్యంగా

1. అకారణంగా బరువు తగ్గడం (>10%)
2. రక్తహీనత (Anaemia)
3. శరీరంలో కంతులు ఏర్పడడం
4. అకారణంగా జ్వరం కలగడం మొదలైనవి .

ఇటువంటి లక్షణాలు ఏవైనా కనిపించినట్లైతే వెంటనే G.P. ని కాని లేక ఇతర వైద్య వృత్తి నిపుణులని కాని సంప్రదించి ఈ లక్షణాలని పరిశోధించి, తగిన పరీక్షలని చేయించుకోవడం, తద్వారా క్యాన్సర్ కలిగిందన్న అనుమానాన్ని నివృత్తి చేసుకోవచ్చు.

ఇవి కాకుండా వివిధ క్యాన్సర్లకు సంబంధించి నిర్దిష్టమైన లక్షణాలు కనబడవచ్చు. ఉదాహరణకు రొమ్ము క్యాన్సర్లలో రొమ్ములలో గడ్డలు ఏర్పడడం కాని, చనుమొన ఉత్సర్గ కలగడం కాని, లేక పేగుకు సంబంధించిన క్యాన్సర్లలో పేగు కదలికలలో మార్పులు కలగడం, రక్తస్రావం లాంటి లక్షణాలు క్యాన్సర్ ఉనికిని సూచించవచ్చు.

ఈ విధంగా క్యాన్సర్ కి సంబంధించి పైన పేర్కొన్న సామాన్య లక్షణాలు కాని నిర్దిష్ట లక్షణాలు కాని కనబడ్డప్పుడు, క్యాన్సర్ ఉందేమోనన్న సంశయాన్ని తీర్చుకోవడానికి కొన్ని పరీక్షలు చేయ వలిసి ఉంటుంది. సాధారణంగా కొన్ని రక్త పరీక్షలు X-రే మరియు స్కానింగ్ పరీక్షలు జరుపబడతాయి. ఇవే కాక అల్ట్రాసౌండ్ సీ.టీ ఎం ఆర్ ఐ మొదలైన విధానాల వల్ల క్యాన్సర్ ఉనికిని కనిపెట్టవచ్చు. పి ఇ టి స్కాన్నింగ్ వంటి నూతన సాంకేతిక విధానాల వల్ల నిగూఢమైన క్యాన్సర్లను కూడా పసిగట్టగలిగే అవకాశాలు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో క్యాన్సర్ రోగ నిర్ధారణకై బయాప్సీ అన్న ప్రక్రియని ఉపయోగించవలసి ఉంటుంది . ఈ ప్రక్రియ లో శస్త్రచికిత్స ద్వారా కానీ, లేక చిన్న సూది ద్వారా కానీ క్యాన్సర్ ఉన్న అవయవం లేదా కణితి నుంచి కొంత కణజాలాన్ని సేకరించబడుతుంది. ఆ కణజాలాన్ని సూక్ష్మదర్శిని ద్వారా పరిశోధించి క్యాన్సర్ కణాలని కనిపెట్టడం ద్వారా క్యాన్సర్ రోగ నిర్ధారణ జరుపబడుతుంది. అంతే కాక క్యాన్సర్ వ్యాప్తిని కనుక్కోవడానికి కూడా కొన్ని స్కాన్నింగ్ పరీక్షలు నిర్వహించవలిసి ఉంటుంది.

***క్యాన్సర్ పూర్వతాదాత్మీకరణ (Screening and Early detection)***

క్యాన్సర్ ఉనికిని శీఘ్రంగా గుర్తించడం కొన్ని పరీక్షల ద్వారా సంభవం అవుతుంది. వీటిని స్క్రీనింగ్ టెస్ట్స్ అంటారు. వీటిలో ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, పేగు క్యాన్సర్, మరియు సర్వైకల్ క్యాన్సర్ లని కనిపెట్టే పరిక్షలని, ఆస్ట్రేలియా ప్రభుత్వం స్క్రీనింగ్ ప్రోగ్రాం ద్వారా పౌరులందరికి ఉచితం గా అందజేస్తుంది. యాభై ఏళ్ళ పైబడ్డ వారందరికి పేగు క్యాన్సర్ పరిక్షలని, 50-74 ఏళ్ళ స్త్రీలందరికి మామోగ్రాం, 18-69 ఏళ్ళ స్త్రీలందరికి ప్యాప్ స్మియర్ పరీక్షలని ప్రభుత్వం అందుబాట్లొ ఉంచడం జరుగుతోంది. వీటి గురించి ఇంకా వివరాలు ప్రభుత్వ వెబ్సైట్లలో నూ, మరియు జి పి ల వద్ద లభిస్తాయి.

{ https://canceraustralia.gov.au/healthy-living/screening}

***క్యాన్సర్ కి చికిత్స ఏమిటి? ఎలా?***

అదృష్టవశాత్తు గత కొద్ది దశాబ్దాలుగా మనం సాధించిన సాంకేతిక పురోగమనం వల్లా, ఆధునిక వైద్య పరిజ్ఞానం వల్లా, చికిత్సా ప్రక్రియలలో నైపుణ్యం పొందడం వల్లా ఈ నాడు మనం ఎన్నో క్యాన్సర్లను త్వరగా కనిపెట్టగలుగుతున్నాము. వాటిని నయం చేయగలుగుతున్నాము. క్యాన్సర్ చికిత్స లో మనకు ముఖ్యంగా మూడు విధానాలు తోడ్పడుతాయి:

1. శస్త్ర చికిత్స: ఆపరేషన్ ద్వారా క్యాన్సర్ని తొలగించడం
2. రసాయన చికిత్స (Chemotherapy) : మందుల ద్వారా క్యాన్సర్ కణాలపై ప్రభావం కలిపించి తద్వారా క్యాన్సర్ ని నిర్మూలించడం
3. రేడియోథెరపీ : రేడియో ధార్మిక శక్తి ద్వారా క్యాన్సర్ కణాల విచ్ఛిన్నం కలగజేయడం

పలు సందర్భాలలో ప్రభావవంతమైన చికిత్స కై రెండు లేక మూడు విధానాలని కలిపి వాడ వలిసి ఉంటుంది.
ఇవే కాక కొన్ని ఆధునాతన చికిత్సాప్రక్రియలు మనకి ఇప్పుడు ఉపలబ్ధమవుతున్నాయి. ఇవి తక్కువ గాఢత్వం కలిగించే శస్త్రచికిత్సా ప్రక్రియలు (Minimally invasive treatments). పెద్ద కోతలు, కుట్లు, కట్లు లేకుండా , మరియు స్కాన్నింగ్, X-రే వంటి పరికరాలని ఉపయోగించి క్యాన్సర్ చికిత్సని కొనసాగించడం వల్ల, వ్యాధిగ్రస్తతని తగ్గించి, త్వరిత గతిలో క్యాన్సర్ని నయం చేసే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకి ట్రాన్స్ ఆర్టీరియల్ కిమో ఎంబొలైజేషన్ (Transarterial chemoembolization) వంటి విధానాల వల్ల, క్యాన్సర్ మందులని సూటిగా క్యాన్సర్ పై గురి పెట్టవచ్చు. ఈ విధానం లో సన్నటి గొట్టాలని రక్తనాళాల లో ప్రవేశ బెట్టి వాటిని క్యాన్సర్ కి రక్త ప్రసారాన్ని అందించే నాళాలకి చేర్చి, వాటి ద్వారా కీమోథెరపీ మందులని అందించవచ్చు . అంతే కాక, ఉష్ణ శక్తి, లేదా అతిశీతలం చే కాని, క్యాన్సర్ కణాలని విచ్ఛిన్నం కావించి, క్యాన్సర్ని క్షయం చేయవచ్చు (Ablative therapies).
ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్స్ (Interventional Radiologists) అన్న వైద్య నిపుణులు ఇటువంటి చికిత్సలని అందించగలరు.

***క్యాన్సర్ ని నివారించడం ఎలా?***

ఆరోగ్య సంబంధిత గణాంకల ప్రకారం మూడోంతుల క్యాన్సర్లు నివారించదగ్గవే. క్యాన్సర్ నివారణలో అతి ముఖ్యమైన అంశాలు :

1. జీవనశైలి లో మార్పులు చేసుకోవడం

2. క్యాన్సర్ కలిగించగలిగే అంశాలు, అలవాట్లని విసర్జించడం
పుష్టికరమైన సమతులాహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. అతిగా క్రొవ్వు పదార్థాలు లేకుండా, కూరగాయలు, పళ్ళు తో కూడిన ఆహారాన్ని సేవించడం, మనం తినే ఆహారంలో తగిన మోతాదుల్లో పీచు నార ఉండేట్టు చూసుకోవడం వంటి వాటి వల్ల క్యాన్సరే కాక ఇతర హృద్రోగ సంబంధిత వ్యాధులని కూడా తగ్గించుకోవచ్చు.
నియమ బద్ధ మైన జీవన విధానాలని అనుసరిస్తూ, క్రమ బద్ధంగా వ్యాయామం చేయడం, ఆరోగ్యవంతమైన బరువుని నిర్వహించుకుంటూ చైతన్యవంతంగా ఉండడం వల్ల క్యాన్సర్ కలిగే అవకాశాలని తగ్గించుకోవచ్చు.

అతిగా సూర్యరశ్మి కి బహిర్గతం అవకుండా, సూర్యకిరణాలలో ఉన్న అతినీలలోహిత కిరణాలనించి కాపాడుకోవడం వల్ల చర్మ సంబంధిత క్యాన్సర్ల బారినుంచి తప్పించుకోవచ్చు. సన్ స్క్రీన్ , కళ్ళ జోళ్ళు, సన్ హ్యాట్ వంటివి వాడుతూ చర్మాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం.
పొగాకు నమలడం, పొగ త్రాగడం వంటి అలవాట్లని విసర్జించడం వల్ల క్యాన్సర్ కలిగే అవకాశాలని ఎంతగానో తగ్గించుకోవచ్చు.

మద్యం వంటివి మితంగా సేవించడం , మరియు మత్తు పదార్ధాలు, ఆరోగ్యానికి హానికారకమైన  పదార్ధాలకు దూరంగా ఉండడం మంచిది.

అలాగే మానసిక వొత్తిడి ని కలిగించే అంశాలకి, అటువంటి పరిస్థితులకి , దూరంగా ఉండేందుకు ప్రయత్నం చేసుకుంటూ ఆహ్లాదంగా ఉండడం వల్ల కూడా క్యాన్సర్ అవకాశాలు తగ్గుతాయి.

క్యాన్సర్ వ్యాధి గురించి, దాని నిర్మూలనకి లభ్యమైన ఉపకరణాల గురించి, అన్నిటికంటే ముఖ్యంగా క్యాన్సర్ నివారణోపాయాల  గురించి  వ్యక్తిగత , సామాజిక అవగాహన వల్ల, ఈ మహమ్మారితో సాగించే పోరాటంలో మనమంతా భాగస్వామ్యులమవ్వొచ్చు

ఆరోగ్య ప్రాప్తిరస్తు

సర్వేజనాస్సుఖినోభవంతు

❖❖❖❖❖


www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003


❖❖❖❖❖


తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని   0430  022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.


❖❖❖❖❖



తెలుగు అసోసియేషన్ సిడ్నీ
(TELUGU ASSOCIATION INC., SYDNEY)
www.sydneytelugu.org
www.facebook.com/sydneytelugu
CELEBRATING 25 YEARS ANNIVERSARY
Telugu Association Sydney
7th Apr 2018
25 Years
ANNIVERSARY
PRESENTS
ఉగాది సంబరాలు 2018
7Th APRIL, 2.00 P.M TO 10.30 P.M
Whitlam leisure centre, 90 Memorial Ave, Liverpool NSW 2170
Celebrate this event with...
YOUR FAMILY & FRIENDS
Guests and Highlights
Dance Performace by
Kum.Archana
Anchoring(MC) by
Smt.Jhansi
Kum.Madhulika
Speech by
Hon. Dpy. Chief Minister of Telangana State
Hon. Sri. Kadiyam Srihari
Speech by Nata Simha
Sri Nandamuri Balakrishna
....and local talents..
Songs by
Sri. Simha Bhagavatula
Songs by
Kum. Satya Yamini
Ticket Fares
VVIP – $200.00
VIP – $100.00
Adults – $20.00
Child –$10.00
Life Member - Free
Sangeetha Nava Avadhanam
Dr. Meegada Ramalinga Swamy Garu
Kuchipudi Performance by
Smt.Sita Prasad & Team
Media By TV9
Deepthi Nallamothu
Designed by DSLRcrew - 0403226300
For sponsorships, stalls at the venue , contact EC members
Sreenivas Rao Kuchi: 0413362797 Gopal Gatiganti: 0433333585 Sreeni Pillamarri: 0452025666
Sateesh BV Raju: 0408469758 KK: 0433176082 Murthy: 0402 137 475 Ramesh Manne: 0401 507 409
CENTRAL EQUITY
MELBOURNE PROPERTY
Apex Dental Centre
Gentle, Caring, Quality Dentistry
Rainbow Dental Practice
@ sydney olympic park
Dr. Shalini Sunkara
Call: 02 8021 5285
INDAUS IMMIGRATION
WESTMEAD DOCTORS
Venkat Kantipudi
Mortgage Broker & Tax Agent
Mobile: 0421374365
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
Belhaven Manor
82 Station Street, Wentworthville - 2145
Mirch Masala
INDIAN CUISINE
PARADISE
Swagath
46 Station Street, Wentworthville, NSW 2145
TaxNET
VINS
Taxation Services
SoftLabs
Demands Delivered
Supported By

# త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

శ్రీ గిరిధర్ తిరుమలై, సిడ్నీ



ప్రతి ఏడాది లాగే, 2018 లో కూడా ఫిబ్రవరి నెల 24th & 25th శ్రీ త్యాగరాజ ఆరాధనను సంగీత రసికులు వైభవోపేతంగా జరుపుకున్నారు. 2018 లో అది 18వ ఆరాధన సంభ్రమాలు. 2000 లో మొట్టమొదటి ఆరాధన సిడ్నీ మహానగరం లో మొదలైంది. త్యాగరాజ ఆరాధనలు ప్రపంచం లో నలు మూలాల జరుపుకొంటారనడము మనలో కొందరికి తెలిసి వుండడమే కాకుండా,అందులో మీలో ఎందరో పాల్గొని కూడా వుండి వుంటారు.

మన Sydney మహానగరం లో త్యాగరాజ ఆరాధన లు 2 రోజుల మహా సంభ్రమముతో సంగీత రసికులు జరుపుకుంటున్నారు. ఈ ఆరాధన లో, అందాజుగా 50 మంది పెద్దలు మరియు 80 పిల్లలు ఎన్నెన్నో కీర్తనలను పాడుతారు. ఆ 2 రోజులలో, మొదటి రోజు దాదాపు 2PM కు ఆరాధనా కార్యక్రమమం మొదలవుతుంది.

24-02-18 ఒక 10+ volunteers మన భారత సాంప్రదాయ ప్రకారం traditional dress తోటి Dunda Community Hall లో ఏంతో భక్తి శ్రద్ధలతోటి ఏరెవరి పనులు (hall and stage decoration) with precision చేసి, sound system checking అంతా చేసి 2:15 PM కల్లా కార్యక్రమం మొదలుపెట్టారు.

ప్రతి ఏడాది లాగానే, 2018 ఆరాధన కార్యక్రమాలు, 2nd రోజైన 25 వ తారీకు శ్రీ రాములవారి పూజ తో మొదలైయింది. పూజ తరువాత సంగీత గాయని, గాయకులూ , instrumentalists ( ఫ్లూట్, వయోలిన్, మృదంగం) అందరు కలిసి వినాయకుని మీద 'శ్రీ గణపతిని' కీర్తన ఆలపిం చారు. అటు తరువాత 'గురు వందనముగా' గౌరీ మనోహరి రాగం లో 'గురు లేక ఎటువంటి' కీర్తనను ఆలపించారు. ఈ రెండు కీర్తనల తరువాత - తిరువయ్యారు tradition maintain చేస్తూ - ఫ్లూట్ ద్వారా మాత్రమే - భైరవి రాగమ్ లో 'చేతులారా శృంగారము' కీర్తనను ఆలకించారు. ఈ కీర్తన లో శ్రీ త్యాగరాజ స్వామి వారు శ్రీ రామచంద్ర మూర్తి కి మానసికాలంకారం మరియు మానసిక ఆరాధనా చేసేట్టు తెలుస్తుంది. ఈ 3 కీర్తనల ప్రాముఖ్యత మనం ఇక్కడ ఒక్క సారి చూద్దాం. మొట్ట మొదట వినాయక ప్రార్థన ('శ్రీ గణపతిని' కీర్తన ద్వారా), తరువాత గురు వందనం ( 'గురు లేక ఎటువంటి' కీర్తన ద్వారా ), అటు తరువాత శ్రీ రామచంద్రులకు మానసిక అలంకారం మరియు మానసిక

ఆరాధన.  ఇవన్నీ అయిన తరువాత, ఒక 40+ గాయక, గాయకీ మణులు along with the instrumentalists, ఘనంగా 'ఘనా రాగ పంచరత్న ' కృతులను పాడారు. ఎందరో మరి ప్రేక్షకులలో కూడా, ఆ  కృతులను పాడారు.

2018 లో  శ్రీ త్యాగరాజ స్వామి యొక్క 250+ యవ జన్మదినోత్సవాలు ఎందరెందరో జరుపుకుంటున్నారు. ప్రతి ఏడాది లాగానే, 2018 లో జరిగిన ఆరదాధాన ఉత్సవాలలో కొన్ని కొత్త కీర్తనలను (మనసా శ్రీ రాముని, దాశరథీ) , కొత్త రాగాలలో(పావని , కోకిలప్రియ ) మన పూర్వ సంగీత విద్యార్థులు, విద్యార్థినిలు ఎంతో చక్కగా పాడారు.

ఈ రోజుకు మనకు ఆయనవి కేవలం 800 compositions మాత్రమే అందుబాటులో వున్నాయి. మరి అందులో కూడా ఏ 200 compositions మాత్రమే మనకు మహా కచేరీల  ద్వారా వినడానికి అదృష్టము వుంది. మరి ఆ మహా వాగేయకారుని ఎన్నెన్నో గొప్ప compositions మనకు అసలు అందుబాటులో లేదు.

ఈ ఆరాధన కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే.

మొదటి రోజు ( 24/02/18) ఆరాధన కార్యక్రమాల తరువాత South Indian type  ప్రసాదాన్నీ కార్యక్రమానికి యేతెంచిన   వారందరికీ serve చేయడం జరిగింది . అటు తరువాత జనాల బాతాఖానీ లతోటి మొదటి రోజు  ఆరాధన కార్యక్రమము ముగిసింది.

రెండవ రోజు (25/02/18)  ఆరాధన కార్యక్రమాలు  day long అవటం వలన, అందాజుగా 12:30pm ప్రాంతం లో అందరికి భోజనాదుల సదుపాయం చేయటం  తోటి, భోజనాదుల తరువాత ఆరోజు అందాజు 6 pm దాకా ఎందరో పిల్లలు పెద్దలు మధురంగా పాడి, తమ తమ respects ను స్వామి వారికి అందించారు.

ఇలా 2018 ఆరాధన కార్యక్రమాలు ముగిసాయి. మరి అందరూ 2019 కలుసుకుందాం - ఇదే ఆరాధన కార్యక్రమాలలో.

https://www.youtube.com/watch?v=wZWirlOjgd4

https://www.youtube.com/watch?v=ZQe7Rc09Zpo


https://www.youtube.com/watch?v=DXT_nW0IE60

❖❖❖❖❖






TELUGU ASSOCIATION INC., SYDNEY
తెలుగు అసోసియేషన్ సిడ్నీ
25 Years
ANNIVERSARY
WE INVITE YOU ALL TO JOIN
STA
25th Anniversary
UGADI
Telugu New Year Celebrations
at
Parliament of New South Wales
Venue: Preston Stanley Room,
10th Apr, 2018 (Tue)
6:00 P.M to 8:00 P.M
Free Entry
RSVP: secretary @sydneytelugu.org
HIGHLIGHTS
Lamp Lighting
Welcome Song and Speech.
Message by Speakers :
Deputy Chief Minister of Telangana State,
NSW Parliamentarians,
Message by STA president , Sri. Sreenivasa Rao Kuchi,
and Many More.....
RSVP- Essential
Refreshments Provided
Designed by DSLRcrew - 0403226300



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ
# ఏప్రిల్ 2018

Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Standard Time (AEST)

**APRIL 2018**

**Sri Vilambi Chaitra Ba Padyami to Vaisakha Su Poornima**

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **1**<br>Ba Padyami 21:29<br>Hasta 10:27 | **8**<br>Ba Sapthami 3:57<br>P.Ashadha 22: 5<br>Va 5:54 to 7:42 | **15**<br>Ba Chaturdasi 13: 3<br>U.Bhadra 9: 1<br>Va 20:48 to 22:23 | **22**<br>Su Sapthami 20:43<br>Arudra 0:10<br>Punarvasu 22:51<br>Va 11:30 to 13: 1 | **29**<br>Su Chaturdasi 11: 4<br>Chitra 18:36<br>Va 2:29 to 4: 6 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **2**<br>Ba Vidiya 20:57<br>Chitra 10:20<br>Va 16: 3 to 17:41<br>Va 18:25 to 20: 0 | **9**<br>Ba Astami 6:28<br>U.Ashadha Full<br>Va 7: 5 to 8:53 | **●16**<br>Ba Amavasya 11:52<br>Revathi 8:36<br>Varjyam Nil | **23**<br>Su Astami 18:42<br>Pushyami 21:35<br>Va 6:26 to 7:57 | **●30**<br>Su Poornima 10:51<br>Swathi 19:13<br>Va 0:21 to 1:59 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **3**<br>Ba Thadiya 21: 7<br>Swathi 10:49<br>Va 16:42 to 18:23 | **10**<br>Ba Navami 8:54<br>U.Ashadha 1: 6<br>Va 5:34 to 7:21 | **17** Vaisakham<br>Su Padyami 10:14<br>Aswini 7:46<br>Va 3:54 to 5:27<br>Va 16:50 to 18:21 | **24**<br>Su Navami 16:57<br>Aslesha 20:31<br>Va 9:49 to 11:20 | Sydney<br>Sun Rise Set<br>1 7:08 18:49<br>8 6:13 17:40<br>15 6:18 17:31<br>22 6:23 17:23<br>29 6:29 17:15 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **4**<br>Ba Chavithi 21:55<br>Visakha 12: 4<br>Va 16:21 to 18: 4 | **11**<br>Ba Dasami 11: 0<br>Sravanam 3:55<br>Va 8:18 to 10: 3 | **18**<br>Su Vidiya 8: 9<br>Bharani 6:27<br>Va 17:41 to 19:11 | **25**<br>Su Dasami 15:15<br>Makha 19:43<br>Va 8: 7 to 9:40 | Melbourne<br>Sun Rise Set<br>1 7:34 19:12<br>8 6:41 18:02<br>15 6:47 17:52<br>22 6:53 17:43<br>28 7:00 17:34 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **5**<br>Ba Panchami 23:26<br>Anuradha 13:50<br>Va 19:59 to 21:44 | **12**<br>Ba Ekadasi 12:37<br>Dhanista 6:10<br>Va 13:51 to 15:34 | **19**<br>Su Thadiya 5:51<br>Kruthika 4:55<br>Va 19:52 to 21:22 | **26**<br>Su Ekadasi 13:50<br>Pubba 19: 0<br>Va 3:28 to 5: 1 | **School Holidays**<br>NSW - 14 to 29 Apr<br>VIC- 30 Mar to 15 Apr |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **6**<br>Ba Shasti Full<br>Jyesta 16:12<br>Varjyam Nil | **13**<br>Ba Dwadasi 13:28<br>Satabhisham 7:48<br>Va 14:28 to 16: 8 | **20**<br>Su Chavithi 3:28<br>Rohini 3:21<br>Va 8:34 to 10: 4 | **27**<br>Su Dwadasi 12:38<br>Uttara 18:31<br>Va 2: 3 to 3:37 | AEST starts on Sunday, 01 April |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **7**<br>Ba Shasti 1:28<br>Moola 19: 6<br>Va 17:18 to 19: 6 | **14**<br>Ba Triodasi 13:38<br>P.Bhadra 8:49<br>Va 18:30 to 20: 7 | **21**<br>Su Panchami 1:12<br>Su Shasti 22:53<br>Mrugasira 1:43<br>Va 9:35 to 11: 4 | **28**<br>Su Triodasi 11:41<br>Hasta 18:26<br>Va 2:53 to 4:29 | **Festivals & Holidays**<br>2 – Easter Monday<br>14 - Tamil New Year<br>20 – Sankara Jayanthi<br>25 – ANZAC Day<br>29 – Buddha Poornima |

**namostu ramaya salakshmanaya devyaicha tasyai janakatmaManmadhai |**
**namostu rudrendra yamanilebhyo namostu chandrarka marudganebhyaha ||**


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD
DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

ONSITE PATHOLOGY

BRAND NEW

# MELBOURNE CITY APARTMENTS FOR SALE



**OFF THE PLAN 1, 2 & 3 BEDROOMS from $489,000***






**Choice Of Melbourne CBD & Southbank Locations**

Walk to city centre, shops, cafés, restaurants, parks, public transport & more.

Easy access to RMIT and Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, residents' lounge, terrace courtyard, BBQ, concierge & more.

**Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**Plus:** House & Land Available in 2 Suburban Locations from $435,000*

Easy access to shopping centres, schools, health services and transport.

Inspect in Sydney office by appointment :
299 Elizabeth Street, Sydney NSW 2000

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

centralequity.com.au

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

**Prices as at 21/3/2018 until sold.*